RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :224 శనివారం , డిసెంబర్ 5, 2025, పేజీలు -20 వెల :5/-

# మీరు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతా..

## మోదీ ప్రభుత్వానికి సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్



## వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం.. ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతానని హెచ్చరించారు. తనకు వయస్సు ఉందని, ఓపిక ఉందని కేంద్రాన్ని నిలదీస్తానని వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నర్సంపేటలో సీఎం పర్యటించారు. రూ.508 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి.మళ్లీ అబద్దాలు చెబుతున్నారు.. 'జూబ్లీహిల్స్ ఎన్నిక రెఫరెండం అన్నోళ్లు ఇంట్లో పండుకోక మళ్లీ అబద్దాలు చెబుతూ తిరుగుతున్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టారు. అభివృద్ధి జరగాలంటే మంచి సర్పంచ్‌ను ఎన్నుకోండి. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్వార్టర్‌కో, హాఫ్‌కో, పుల్లుకో ఓటు వేయొద్దు. ఎన్నికల్లో పైసలు ఖర్చు చేయొద్దు, ప్రజల మనసుతో గెలవాలి. గ్రామాల్లో ఉండే యువకులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీచేయండి. గ్రామాల్లో సర్పంచులు మంచోళ్లను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుంది. -మిగతా2లో

# "క్వాంటం సిటీ"గా హైదరాబాద్

- స్టార్టప్స్, ఇన్నోవేషన్స్ కోసం "ఫండ్స్ ఆఫ్ ఫండ్స్"
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** "క్వాంటం సిటీ"గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. "క్వాంటం టెక్నాలజీ"లో తెలంగాణను గ్లోబల్ లీడర్‌గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారి "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"ని రూపొందిం చామన్నారు. గచ్చిబౌలిలోని "ఐఐఐటీ హైదరాబాద్"లో నిటి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం, తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచ రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందని -మిగతా2లో



## హిల్ట్ పాలసీ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు

# హైకోర్టు నోటీసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శు క్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ -మిగతా2లో

# తెలంగాణ శాస్త్రీయ నృత్య కళా సంపద 'కాకతీయం'

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 'కాకతీయం తెలంగాణ నాట్యం' గ్రంథం ఆవిష్కరణ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ శాస్త్రీయ నృత్య కళా సంపద 'కాకతీయం' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పద్మజా రెడ్డి విశేష పరిశోధన చేసి రచించిన 'కాకతీయం' తెలంగాణ నాట్యం గ్రంథం కర దీపికగా ఉపయుక్తం అని అభినందించారు. నాట్యగురువు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ జి.పద్మజారెడ్డి పదేండ్లుగా వరంగల్ సమీప దేవాలయాల్లో, రామప్ప గుడిలో శిలా శాసనాలు, శిల్పాలు, వివిధ నృత్య గ్రంథాలు, జాయాపసేనాని రచించిన నృత్త రత్నావళిని పరిశీలించి పరిశోధించి, నృత్య మేధావులతో చర్చించి రచించిన "కాకతీయం తెలంగాణ నాట్యం" గ్రంథావిష్కరణ గురువారం హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన వేదికపై ప్రణవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి నిర్వహణలో జరిగింది. ఈ గ్రంథాన్ని ఢిల్లీలోని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నేషనల్ బుక్ ట్రస్ట్ వారు ప్రచురించగా డిప్యూటీ సీఎం -మిగతా2లో

# బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్నీ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయి: కేసీఆర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్నీ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లను కేసీఆర్ తన ఫాం హౌస్‌కు ఆహ్వానించారు. గ్రామస్థుల మద్దతుతో ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించి వారికి మిఠాయిలు -మిగతా2లో

# ఇందిరమ్మ ఇళ్లపై కీలక నిర్ణయం

## కేసీఆర్ ప్రభుత్వంలో హౌసింగ్ శాఖ నిర్వీర్యం.. ప్రణాళికలు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో -మిగతా2లో



## గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబును ఆహ్వానించిన మంత్రి కోమటిరెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా-2లో

## ముగిసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఇవాల్టితో (డిసెంబర్ 05) నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. మూడో దశ నామినేషన్ల స్వీకరణలో భాగంగా ఆఖరిరోజు నామినేషన్లు స్వీకరించారు ఎన్నికల అధికారులు. చివరి రోజు కావడంతో నామినేషన్ల ప్రక్రియ -మిగతా2లో




# తెలంగాణాపై చలి పంజా..

## ఇంకో నాలుగు రోజులు వణకాల్సిందే!




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతూ చలి తీవ్రత పెరుగుతోంది. దిత్వా తుఫాన్ ప్రభావమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. రానున్న నాలుగు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశమున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడటం వల్ల.. శుక్ర, శనివారాల్లో అక్కడక్కడా తేలికపాటి -మిగతా2లో




## పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుక బడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి.-మిగతా2లో

## ఏసీబీ వలకు చిక్కిన అదనపు కలెక్టర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హనుమకొండ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. హనుమకొండ జిల్లా ఇన్‌ఛార్జి డీఈవోగానూ వెంకట్‌రెడ్డి విధులు నిర్వర్తిస్తున్నారు. ఓ ప్రైవేట్ స్కూల్ రెన్యువల్‌కు లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. వెంకట్‌రెడ్డితోపాటు జూనియర్ అసిస్టెంట్ మనోజ్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# గాజాపై దాడికి ఇజ్రాయిల్ భారీగా బడ్జెట్ కేటాయింపులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గాజాపై కాల్పుల విరమణకు చర్చలు జరిపి కొన్నిరోజులు ఆ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ అమలు చేసింది. ఈ విధమైన చర్చలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వం వహించిన సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ చెప్పినట్టు గాజాపై కాల్పుల విరమణ ఇజ్రాయిల్ కొన్నిరోజులు అమలు చేసినప్పటికీ మరలా దాని కపటబుద్ధి బయటపెట్టింది. ఇజ్రాయిల్ గత కొన్నిరోజులుగా గాజాపై దాడులు కొనసాగిస్తోంది. -మిగతా2లో

## ''క్వాంటం సిటీ''గా హైదరాబాద్

-మొదటిపేజీ **తరువాయి:** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచ రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీలో భాగంగా రీసెర్చ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్వాంటం పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా ''ఫండ్స్ ఆఫ్ ఫండ్స్''ను ప్రారంభించబోతున్నట్టు చెప్పారు. ''ఇండస్ట్రీ డే'' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, సభ్యులు డా.వీకే సారస్వత్, దేబ్ జానీ ఘోష్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిల్ట్ పాలసీ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

-మొదటిపేజీ **తరువాయి:** దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లై ఫైల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

## బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్నీ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయి: కేసీఆర్

-మొదటిపేజీ **తరువాయి:** సందర్భంగా తన వద్దకు వచ్చిన గ్రామస్థులను గుర్తుపట్టి పేరు పేరునా పలకరించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతుల అందుబాటు, పండుతున్న పంటల పరిస్థితి గురించి పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు.

**తొలి విడతలో 395 ఏకగ్రీవాలు**

తొలి విడతలో ఎన్నికల జరగనున్న 4,236 సర్పంచ్ స్థానాల్లో 395 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని 26 స్థానాలు ఉన్నాయి. ఈ 26 మందిలో 25 మంది కాంగ్రెస్ మద్దతుదారులు కాగా ఒకరు టీడీపీకి చెందిన వారు.

## ముగిసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ..

-మొదటిపేజీ **తరువాయి:**చివరి రోజు కావడంతో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది.సాయంత్రం 5 గంటల వరకే నామినేషన్లు స్వీకరించాల్సి ఉన్నా.. ఎక్కువ మంది నామినేషన్లు వేయడంతో కేంద్రాలన్నీ కిటకిటలాడాయి. గడువు లోను నామినేషన్ కేంద్రాలలోకి వచ్చిన అభ్యర్థులకు టోకెన్లు ఇచ్చి ఆలస్యంగానైనా నామినేషన్లను స్వీకరించారు అధికారులు. మూడో విడతలో మొత్ం182 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా 4 వేల159 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు వేశారు. శనివారం (డిసెంబర్ 06) మూడో దశ నామినేషన్ల పరిశీలన ఉంటుంది. డిసెంబర్ 9న ఉపసంహరణ ఉంటుంది.

## పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరణ

-మొదటిపేజీ **తరువాయి:** అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది.ు

## హైకోర్టుకు క్షమాపణ చెప్పిన హైడ్రా కమిషనర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. ఇటీవల.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు హైకోర్టు కోర్టు ధిక్కరణ కేసులో కఠిన హెచ్చరిక జారీ చేసింది. బతుకమ్మ కుంట వివాదానికి సంబంధించి హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు డిసెంబర్ 5వ తేదీలోపు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. ఈ వివాదం హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట పరిధిలో కోర్టు వివాదంలో ఉన్న ఒక ప్రైవేట్ స్థలానికి సంబంధించింది. ఆ స్థలంలో ఎలాంటి మార్పులు చేర్పులు చేయరాదని.. యథాతథస్థితి కొనసాగించాలని కోర్టు గతంలో జూన్ 12వ తేదీన స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. కోర్టు ఉత్తర్వులను కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఏ. సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు.. తన ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందుకు ఎందుకు చర్యలు తీసుకోరాదో వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని రంగనాథ్‌కు నోటీసులు జారీ చేసింది. ఇటీవల.. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా రంగనాథ్ హాజరు కాకపోవడంతో హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. డిసెంబర్ 5వ తేదీలోపు ఆయన ప్రత్యక్షంగా కోర్టులో హాజరు కాకపోతే.. నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే నేడు ఆయన కోర్టుకు హాజరుకానున్నారు.

# మీరు ఆశీర్వదిస్తే ఢిల్లీని ఢీకొడతా..

-మొదటిపేజీ **తరువాయి:** వరంగల్ ఎయిర్‌పోర్ట్ కోసం మాజీ సీఎం కేసీఆర్ ఎనాడైనా ఆలోచించారా..? తెలంగాణలో హైదరాబాద్ మినహా ఎక్కడా ఎయిర్‌పోర్ట్ నిర్మించాలన్నా ఆలోచన కేసీఆర్‌కు రాలేదు. మార్చి 31వ తేదీలోపు వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభిస్తాం. గడీల పాలనను ప్రజలు కూలగొట్టారు. పదేళ్లలో గత పాలకులు మాత్రమే భారీగా ఆస్తులు సంపాదించారు. వాళ్లు ఆకాశానికి ఎదిగారు తప్ప.. ప్రజలను పట్టించుకోలేదు. వరి పండించండి.. ప్రతిగింజ మేం కొంటాం. రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో అందజేసిన తెలంగాణను.. కేసీఆర్ అప్పులపాలు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారు. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు అందజేశాం. వచ్చే ఏప్రిల్‌లోపు నర్సంపేటకు 3,500 ఇళ్లు మంజూరు చేస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం..**

'హైదరాబాద్ స్థాయిలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. రేషన్ ఇవ్వాలంటే గజ్వేల్‌లో ఫాంహౌస్ రాసిచ్చినట్లుగా కేసీఆర్ ఫీలయ్యారు. కోటి పది లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. మూడు కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. ఏపీ కంటే అధికంగా వడ్లు పండించిన రాష్ట్రం తెలంగాణ. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదన్నారు కానీ రైతులకు 24గంటల విద్యుత్ ఇస్తున్నాం. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వరి పండించాలని చెప్పాం. ప్రపంచానికే పౌరుషాన్ని చాటిన వీరవనితలు సమ్మక్క - సారలమ్మ. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నాం. ఏ ఊళ్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారో అక్కడే బీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలి... మేము ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దగ్గర ఓట్లు అడుగుతాం. తరతరాలుగా కుల వృత్తుల బతుకులు మార్చలేదు... చదువు ఒక్కటే పిల్లల భవిష్యత్తు మార్చుతుంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం..**

ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యం ఇస్తాం. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరలు అందిస్తున్నాం. కోటిమంది ఆడబిడ్డలకు చీర, సారె అందజేస్తాం. ఇందిరమ్మ చీరలకు ఎంత ఖర్చయినా భరిస్తాం. త్వరలో మహిళల ఉత్పత్తులు ఆన్‌లైన్‌లోనూ అమ్మకాలు చేసేలా చర్యలు చేపడతాం. పేదబిడ్డలకు నాణ్యమైన చదువు అందించే బాధ్యత మాది. త్వరలోనే 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేస్తాం. నిరుద్యోగులు బాగా చదవండి.. ఉద్యోగాలు సాధించండి. గ్రామాల్లో రాజకీయ కక్షలకు యువత బలికావొద్దు. గ్రామాల్లో రూ.20 వేల కోట్లతో రోడ్లు వేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు

## తెలంగాణ శాస్త్రీయ నృత్య కళా సంపద 'కాకతీయం'

-మొదటిపేజీ **తరువాయి:** నేషనల్ బుక్ ట్రస్ట్ వారు ప్రచురించగా డిప్యూటీ సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. కాకతీయుల కాలం నాటి చరిత్రను పరిశోధించి ఒక శాస్త్రీయ నృత్య సంపదను వెలుగులోకి తీసుకురావడం గర్వకారణం అని అన్నారు. కాకతీయంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సర్వీస్ కమిషన్ చైర్మెన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. చరిత్రను పరిశోధించి తెలంగాణలో నాట్యానికి ఉన్న ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పడం అభినందనీయమని అన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా మాట్లాడుతూ.. పద్మజారెడ్డి గొప్ప సాహసం చేశారని, తెలంగాణలో కాకతీయుల కాలం నాటి నృత్య ప్రక్రియను వెలుగులోకి తీసుకొచ్చేందుకు పదేండ్లు శ్రమించారని అభినందించారు. గ్రంథ రచయిత మాట్లాడుతూ.. చరణ, రసకం, గొండలి, పేరిణి, గుస్సాడి, ఘటిసాని, కోలాటం, దప్పు, కందుక తదితర నృత్యాలు కాకతీయ కాలంలో ఉన్నాయని, వాటన్నింటినీ మేళవించి తెలంగాణకు ప్రత్యేక నాట్యం ఉండాలనే సదుద్దేశంతో 'కాకతీయం' అని నామకరణం చేసినట్టు తెలిపారు. నటరాజ రామకృష్ణ పేరిణిని వెలుగులోకి తెచ్చారని, కానీ కాకతీయుల కాలంలో యుద్ధ కళలు, జానపదం తోపాటు శాస్త్రీయ సంప్రదాయ నృత్య కళలు అనేకం విరాజిల్లాయని చెప్పారు. అనంతరం ఆమె శిష్య బృందం ప్రదర్శించిన కాకతీయం నృత్యాంశాలు అలరించి ఆలోచనలు రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ప్రఖ్యాత గాయని డాక్టర్ శోభారాజు, పర్యాటక సాంస్కృతిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, బి.ఆచార్య మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, సీనియర్ పాత్రికేయులు సుశీల్‌రావు, డాక్టర్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై కీలక నిర్ణయం..!

-మొదటిపేజీ **తరువాయి:** కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని పేర్కొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**కేసీఆర్ ప్రభుత్వంలో హౌసింగ్ శాఖ నిర్వీర్యం..**

గత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు..**

హిల్ట్‌పాలసీపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు చంద్రబాబును ఆహ్వానించిన మంత్రి కోమటిరెడ్డి

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాల్సిందిగా చంద్రబాబును ఆయన ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సదస్సును ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో నిర్వహిస్తున్నామని చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారికంగా ఆహ్వానాన్ని అందించిన కోమటిరెడ్డి, సమ్మిట్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# తెలంగాణాపై చలి పంజా..

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణలో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతూ చలి తీవ్రత పెరుగుతోంది. దిత్వా తుఫాన్ ప్రభావమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. రానున్న నాలుగు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశమున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడటం వల్ల.. శుక్ర, శనివారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అలాగే ఈ నెల 9న మరోసారి వర్ష సూచన కనిపిస్తోందని పేర్కొంది. దీంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రత స్థాయిలు మరింత క్షీణించనున్నాయి. దిత్వా తుఫాను తర్వాత రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పగటి వేళ ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుండగా, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఉదయం పూట విపరీతంగా మంచు కురుస్తోంది. ఇక రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుగ్గా వీస్తుండటంతో ఇప్పటికే ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోగా.. చలి విపరీతంగా పెరిగింది. శుక్రవారం నుంచి గాలిలో తేమ శాతం తగ్గడం వల్ల.. చలి గాలులు మరింత తీవ్రతరం కానున్నాయి. నాలుగు రోజులపాటు ఇవే పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే అంచనా వేయడంతో.. ప్రజలు గజ గజ వణికే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఫలితంగా ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. అలాగే రైతులు కూడా సకాలంలో పనులు ముగించుకుని ఇంటికి చేరుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.

## గాజాపై దాడికి ఇజ్రాయిల్ భారీగా బడ్జెట్ కేటాయింపులు

-మొదటిపేజీ **తరువాయి:** ఈ విధమైన చర్చలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వం వహించిన సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ చెప్పినట్టు గాజాపై కాల్పుల విరమణ ఇజ్రాయిల్ కొన్నిరోజులు అమలు చేసినప్పటికీ మరలా దాని కపటబుద్ధి బయటపెట్టింది. ఇజ్రాయిల్ గత కొన్నిరోజులుగా గాజాపై దాడులు కొనసాగిస్తోంది. దీంతో వందలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. పైగా భవిష్యత్తులో కూడా గాజాపై దాడుల్ని కొనసాగించడానికి 34 బిలియన్ డాలర్ల సైనిక బడ్జెట్‌ను కేటాయించినట్లు తాజాగా రక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయం తెలిపింది. గత బడ్జెట్‌లో 27 బిలియన్ డాలర్లు కేటాయిస్తే.. వచ్చే ఏడాది ఈ బడ్జెట్‌ను ఇజ్రాయిల్ 34 బిలియన్ డాలర్లకు పెంచడం గమనార్హం. కాగా, అక్టోబర్ 10న కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినప్పటికీ గాజాలోని దక్షిణ నగరమైన ఖాన్ యూనిస్ యొక్క తూర్పు, ఈశాన్య ప్రాంతాలపై ఇజ్రాయిల్ దాడులు చేసింది.

# అడవిలో అక్రమ ఇసుక రవాణా: ట్రాక్టర్ పట్టివేత!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 05:

జన్నారం/ఇందన్ పల్లి: అటవీ ప్రాంతంలో, ముఖ్యంగా ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై అటవీ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. గురువారం సాయంత్రం అందిన పక్కా సమాచారం మేరకు జరిపిన తనిఖీల్లో ఒక ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.జన్నారం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ( ఎఫ్ డి ఓ ) అందిన సమాచారం ఆధారంగా, ఇందన్ పల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ( ఎఫ్ ఆర్ ఓ ) బృందంతో కలిసి బర్ధన్ పేట్ సెక్షన్ పరిధిలోని బర్ధన్ పేట్ బీట్‌లో మెరుపు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎఫ్ ఆర్ ఓ ఇందన్ పల్లి తెలిపారు. ఈ ఆపరేషన్‌లో హన్మంతరావు ( ఎఫ్ ఎస్ ఓ , బర్ధన్ పేట్), రూబీన ( ఎఫ్ బి ఓ ) మరియు బేస్ క్యాంప్ సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు. కఠిన చర్యలు తప్పవు: ఎఫ్ ఆర్ ఓ హెచ్చరిక ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ ఇందన్ పల్లి మాట్లాడుతూ... అటవీ ప్రాంతంలో, ముఖ్యంగా ఎకో సెన్సిటివ్ జోన్‌లో అక్రమంగా ఇసుక రవాణా చేసేవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, కలప అక్రమ రవాణా చేసేవారిపైనా, వన్యప్రాణులను వేటాడే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు.



## బలిదానాలు వద్దు పోరాటాలే ముద్దు

-బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు

కోదాడ: డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు బలిదానాలు వద్దు, పోరాటాలే ముద్దు అని బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు పిలుపునిచ్చారు. ఇటీవల హైదరాబాద్ పీర్జాదిగూడలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా సాయి ఈశ్వరచారి ఆత్మ బలిదాన యత్నం ఘటన చాలా బాధాకరం. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకూడదని రాములు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 17 శాతం రిజర్వేషన్ కల్పించడం కొండనాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడిపోయిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ పట్ల వివక్షత చూపుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆత్మ విమర్శ చేసుకుని బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలన్నారు. సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదాన యత్నం ఘటన ఎంతో కలచివేసిందని ఇలాంటి ఘటనలకు మరెవ్వరు పాల్పడవద్దని, పోరాటాలే శరణ్యమని కస్తూరి రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాయి ఈశ్వర చారి మృతి పట్ల ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తూ చారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## అభివృద్ధి ప్రధాతకు జేజేలు

-బ్రహ్మరథం పడుతున్న పర్లపల్లి గ్రామ ప్రజలు
-బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జోరుక సదయ్య

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (డిసెంబర్, 5)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల పర్లపల్లి గ్రామంలోని ప్రజలు అభివృద్ధి ప్రదాతకు జేజేలు పలుకుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జోరుక సదయ్య ఎన్నికల బరిలో నిలిచారు. ఆయన ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో గ్రామ ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. 2005లో రాజకీయ రంగ ప్రవేశం చేసి, గండ్ర వెంకటరమణారెడ్డి ఆశీస్సులతో తన సతీమణి జోరుక ప్రేమలతను మొగుళ్లపల్లి ఎంపీపీగా గెలిపించుకున్నారు. మండలంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టి..ప్రజల మనసును గెలుచుకున్నారు. క్రమశిక్షణ కలిగిన నాయకునిగా..అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతులు పొందిన జోరుక సదయ్య 2018లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తన సతీమణి జోరుక ప్రేమలతను సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. అనంతరం 2019లో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసి 11 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది, మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో పర్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గ్రామంలోని ప్రజలు, పెద్దల మద్దతును కూడగట్టుకుంటూ..విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అభివృద్ధి అంటేనే జోరుగా సదయ్య అనే విధంగా పేరు ప్రఖ్యాతులను గడించిన జోరుక సదయ్య వైపే పర్లపల్లి గ్రామ ప్రజలు మొగ్గు చూపుతుండడంతో ఆయన గెలుపు సునాయాసం అంటున్నారు గ్రామస్తులు.

## మిట్టపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా మువ్వా భద్రమ్మ నామినేషన్...

తల్లాడ, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 5



మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి నామినేషన్ వేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మువ్వా భద్రమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని మిట్టపల్లి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల వల్ల చాలామంది లబ్ధి పొందారు అని ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మిట్టపల్లి గ్రామపంచాయతీకి మరెన్నో సేవలు చేసే అవకాశం కల్పించాలని మువ్వ భద్రమ్మ మిట్టపల్లి గ్రామ ప్రజానీకానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మువ్వా రోశయ్య చిత్తలూరు రమేష్ మువ్వా కృష్ణార్జున్, మహిళా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుపై ఓటు వేసి డేగల మరియమ్మను గెలిపిస్తే...

- గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం...
-మాజీ సర్పంచ్ పరికిపల్లి శ్రీను సహకారంతో...హామీలు నెరవేరుస్తాం..

.డిసెంబర్ 5 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)



కొనిజర్ల మండలం: పెద్దమునగాల గ్రామపంచాయితీ సర్పంచ్ గా గెలిచాక హామీలు...

1. పెద్ద మునగాల గ్రామ పంచాయతీ లో ఆడ పిల్ల పుడితే 5000 రూపాయలు అందచేస్తాం
2. ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇళ్లు
3. అర్హులకు కొత్త పెన్షన్లు అందచేస్తాం
4. ఆరోగ్యశ్రీ 10 లక్షలు
5. మిగిలిన సీసీ రోడ్లు మొత్తం పూర్తి చేస్తాం
6. గ్రామ పంచాయతీ లో అన్ని రోడ్లకు డ్రైనేజ్ లు వేయిస్తాం
7. విద్యార్థులకు లైబ్రరీ ఏర్పాటు
8. చనిపోయిన వారిని తీసుకు పోవడానికి వైకుంఠ రథం
9. ప్రజల సహకారం తో నూతన బొడ్రాయి పాటిమీద ముత్యాలమ్మ గుడి
10. చెరువు దగ్గర పార్క్ మధ్యలో ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు
11. యధావిధిగా ప్రతి పేదవాడికి కష్టం లో ఆర్థిక సహాయం
12. ప్రతి ప్రభుత్వ పథకం ప్రజలకు అందేలా చూస్తాం
13. రెవిన్యూ లో పాస్ బుక్ రాని భూములకు కొత్త పాస్ బుక్ లు అందచేస్తాం

గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తాం.

# మట్టి సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణ

కోదాడ : డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ శుక్రవారం ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా పాఠశాల యూత్ అండ్ ఎకో క్లబ్, నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఎన్ జి సి కమిటీ సంయుక్త సారధ్యంలో గ్రీన్ డ్రెస్ ధరించి విద్యార్థులు నేల నినాదాలు ప్లే కార్డులతో నేలను సంరక్షించడానికి మరియు పరిరక్షణ కోసం కట్టుబడి ఉంటానని నేల తల్లికి పూజ చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు భూమిపట్ల , మట్టి పట్ల గౌరవాన్ని కలిగి ఉండటం భవిష్యత్తులో నేలను కాపాడతానని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేయడం మరియు పాఠశాలలో రసాయనిక ఎరువులు పురుగుమందులు వినియోగించకుండా బడి తోట కిచెన్ గార్డెన్ నిర్వహణను పూర్తి ఆర్గానిక్ పద్ధతిలో ఔషధ మొక్కలు, పూలు మొక్కలు పెంచడం, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతోట పెంపకానికి కృషి చేస్తున్న యూత్ అండ్ ఎకో క్లబ్ మరియు ఎన్ జి సి టీం విద్యార్థులు గైడ్ టీచర్స్ ను ప్రత్యేకంగా అభినందించినారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నేల ఉపరితలంపై గాలి నీరు ప్రకృతి వృక్ష సంపద పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరినారు. ఆరోగ్యకరమైన మట్టితోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం , సుస్థిర, సంతులిత ఆర్థిక అభివృద్ధి సాధ్యమని, మనిషి మనుగడకు మూలం నేల నాణ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినారు. కార్యక్రమంలో ఎకో క్లబ్, గైడ్ టీచర్స్ బడుగుల సైదులు, వి. శ్రీనివాసరావు, ఎం .చిన్నప్ప గ్రీన్ టీం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎం.వీర బ్రహ్మచారి, ఎస్ కె.ఖాజా మియా విద్యార్థులు పాల్గొన్నారు.




## గర్భిణీ స్త్రీలకు వరం అమ్మఒడి వాహనాలు

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్5 తెలంగాణ పత్రిక

ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుల అంబులెన్స్ అయితే,నవమాసాలు మోసిన తల్లిని ప్రతి నెల చెకప్ లకు కోసం ఉచితంగా ఇంటి నుండి ఆసుపత్రి వరకు తీసుకెళ్లి సురక్షితంగా తరలించే వాహనాలు అమ్మఒడి102 .స్థానిక ఆశ వర్కర్ల సహాయం తో 102 కి సమాచారం అందించిన వెంటనే ఇంటిముందుకి వచ్చి తీసుకెళ్లి మరల ప్రసూతి అనంతరం ప్రాథమిక,మండల,జిల్లా నుండి వారి స్వగృహాలు ఉచితంగా చేర్చడంలో వరంగా ఉపయోగపడుతున్న ఆమ్మఒడి వాహనాలు, దీంతో ప్రతి గర్భిణీ స్త్రీ కుటుంబానికి డబ్బు ఆదా తో పాటు ఉచిత రవాణా సురక్షితంగా




చేరుస్తున్నామని క్యాప్టెన్ నవీన్ అన్నారు.

## హరిహర సుతుడి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5:



అయ్యప్ప స్వామి దయతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అనంతరం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప దేవస్థానం 8వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిహర సుతుడు అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతల దేవేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ చింతల లక్ష్మీ దేవేందర్, కొంపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ ఆలయ కమిటీ సభ్యులు గంగల వెంకటేష్, సభ్యులు సతీష్, రఘు, రాకేష్, ధర్మ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి 10, 11 తేదీలలో ప్రైవేట్ స్కూల్ లకు సెలవు జిల్లా కలెక్టర్ ప్రవీణ్య

సంగారెడ్డి డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......



సంగారెడ్డి జిల్లాలో తొలి విడత ఎన్నికలు జరిగే మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు ఈనెల 10, 11 తేదీల్లో సెలవులు ప్రకటిస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి, కొండాపూర్, హత్నూర, గుమ్మడిదల, కంది, పటాన్చెరు, సదాశివపేట మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు ఈ సెలవులు వర్తిస్తాయని కలెక్టర్ తెలిపారు.ం

## బీజేపీ 122 డివిజన్ అధ్యక్షులు డాక్టర్ వంశీరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

కూకట్‌పల్లి డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక)



వివేకానందనగర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ 122 డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి అన్నారు. పెళ్లి రోజును పురస్కరించుకుని తన సతీమణితో కలిసి వంశీరెడ్డి శుక్రవారం స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వేదపండితులు వంశీరెడ్డి దంపతులను ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులతోపాటు పలువురు ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు డాక్టర్ వంశీరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ం

## సంగారెడ్డి గ్రామపంచాయతీ అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

సంగారెడ్డి డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి శుక్రవారం మాట్లాడుతూ, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంటే మందు గాని, డబ్బులు గానీ ఎవరికైనా ఆశ చూపినట్లయితే పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. సంగారెడ్డి, కంది మండలాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. అభ్యర్థులు ఇబ్బంది పడొద్దు పోలీసులు ఇబ్బంది పడొద్దు అందరూ సహకరించుకొని ప్రశాంతమైన వాతావరణంలో ఓటింగ్ జరుపుకోవాలని ఆయన సూచించారు.

## జోరు అందుకున్న కోరుకంటి విజయ ప్రచారం

కరీంనగర్ టౌన్, డిసెంబర్5(తెలంగాణ పత్రిక )





కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లోని లలితపూర్ గ్రామం లో ఎన్నికల ప్రచారం జోరు అందుకుంది. ఓటర్లను కలుస్తూ లలితపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాని నన్ను ఆశీర్వదించి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు.వార్డుల వారిగా సమస్యలను పరిష్కారిస్తూ కాలనీలను అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమం లో కోరుకంటి రాంచందర్, కోరుకంటి కుమార్, కోరుకంటి గంగ భవాని, కోరుకంటి శాంతమ్మ, కోరుకంటి రాజావీరు, కోరుకంటి రాజు, కోరుకంటి అనిల్, కోరుకంటి ప్రవీణ్, కోరుకంటి వినస్, కోరుకంటి బిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిరంలో డోలారోహణం



సదాశివపేట, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక)

దత్త జన్మదినోత్సవం సందర్భంగా లోపలకోట హనుమాన్ మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి డోలరోహణం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా లోపలి కోట మహిళలు దత్తాత్రేయుని చిత్రపటాన్ని తొట్టెలలో వేసి భక్తి పాటలతో డోలారోహణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పోల నిర్మల, మధ్యల లక్ష్మి, మాధవి, లావణ్య, సుమిత్ర, రాధాబాయి, రోజా, సువర్ణ, అనసూయ, సోలాపురం అంజలి, గున్నాల వీణ లోపలి కోట మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

– సర్పంచ్ అభ్యర్థి కోరి అనిత పోతన్న



ముధోల్ : 05 డిసెంబర్ (తెలంగాణ పత్రిక)

అవకాశం ఇవ్వండి గ్రామాభి వృద్ధి కృషి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి కోరి అనిత –పోతన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్‌లో భజాభజంత్రీల మధ్య భారీ ర్యాలీ చేపట్టారు.మండల కేంద్రం లోని ఆయా ప్రధాన కూడలిలో ఉన్న మహనీయుల విగ్రహాలకు పూల మాలను వేశారు. అనంతరం అధిక సంఖ్యలో గ్రామస్తులతో గ్రామ పంచాయతీ లో నామినేషన్ ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ చేశానన్నారు.గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సేవకునిగా పని చేస్తానని తెలిపారు. ముధోల్ మండల బీజేపీ అధ్యక్షునిగా ప్రజలలో సేవ కార్యక్రమాలు ఎన్నో చేశానని తనను ప్రజలు గుర్తించి ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థిగా మద్దతు తెలపాలని గ్రామస్తులను కోరారు.

## షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీ చేరికలు



భిక్నూర్, డిసెంబర్ 05 ( తెలంగాణ పత్రిక )

భిక్నూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది వ్యాపారావేత లింగాల రాజబాబు గౌడ్ మరియు అయన అనుచరులు వివిధ పార్టీల నుండి 150మంది రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి షబ్బీర్ అలీ గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం లింగాల రాజబాబు మాట్లాడుతూ భిక్నూర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తో పాటు 13 వార్డ్ సభ్యులను గెలిపించి మీకు బహుమతిగా ఇస్తామని రాజబాబుచెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల అధ్యక్షులు భీంరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి గారు, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు విజయ్, సుదర్శన్, సిద్ధారెడ్డి, జనార్ధన్, మహిపాల్ రెడ్డి, లింబాద్రి, రాకేష్, జ్ఞానప్రకాష్, దప్పు రవి, భూమయ్య, కర్నాల శ్రీను, తిరుపతి, క్రాంతి, గౌడ సంఘా అధ్యక్షులు సిద్దగౌడ్, సంఘా సభ్యులు వెంకట్ గౌడ్, కిషన్, రాజు, నరగౌడ్ యువజన నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి చేరిన తాంశ మాజీ ఉప సర్పంచ్



నిర్మల్ మండల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 5

నిర్మల్ మండలంలోని తాంశ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మహేష్ రెడ్డితో పాటు తాంశ గ్రామస్తులతో శుక్రవారం బిజెపి కార్యాలయంలో బిజెఎల్పి నేత నిర్మల్ ఎమ్మెల్యే సమక్షంలో భారతీయ జనతా పార్టీలో ఈ రోజు చేరడం జరిగింది వారిని మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే వారిని బిజెపి పార్టీ శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి

–మానసిక ఆరోగ్యం పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన

–సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్

ఆత్మకూర్: డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):





విద్యార్థులు చదువు పట్ల మానసికంగా దృఢంగా ఉండాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలో స్పెక్ట్రా హై స్కూల్ లో మానసిక ఆరోగ్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున డాక్టర్ ప్రహసిత్ సైకియాట్రిస్ట్ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారు. పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా రూపకల్పన చేసుకుని చదవాలని అలాగే ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. పరీక్షలలో పాస్ అవుతామా ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు గంజాయి ,కోకెన్, సిగరెట్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు, వీటి వల్ల జరిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. ప్రతి పాఠశాల వంద గజాల ఆవరణంలో ఎలాంటి పొగాకు సంబంధించిన ఉత్పత్తులు అమ్మకూడదని సూచించారు. అలాగే చెడు వ్యసనాలకు బానిసలు అయినా, వాటి నుండి విముక్తి పొందడానికి 14416 టెలీమానాస్ కి కాల్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. అలాగే విద్యార్థుల సమస్యలు తెలుసుకుని వాటి నుండి ఎలా బయటపడాలో తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెక్ట్రా పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, మెడికల్ ఆఫీసర్ కె స్పందన, సూపర్వైజర్ కె. సంపత్, సోషల్ వర్కర్ నరేష్,ఏ ఎన్ ఎమ్ సునీత మరియు ఆశ కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుధాకర్ జన్మదినంగా వృద్ధ ఆశ్రమంలో,అన్న వితరణ కార్యక్రమము

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 5.ఐబోధన్ పట్టణం :





బోధన్ పట్టణంలో సంస్కార్ ఆస్పత్రి డాక్టర్ సుధాకర్ జన్మదిన సందర్భంగా మిత్రు బృందం ఆధ్వర్యంలోని మానవసేవ మాధవ సేవ. దృక్పథంతో శుక్రవారం రోజు ఉదయం చింతకుంటా గ్రామంలో ఉన్న వృద్ధ ఆశ్రమంలోని, అనాధ వృద్ధులకు, మానసిక వికలాంగులకు, అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జన్మదిన పరంగా పట్టణ రహదారి వెంబడి ఉన్న దుకాణాల సముదాయాల ముందు చలికి వణుకుతూ నిద్రిస్తున్న యాచకుల కు దుప్పట్ల , భోజనం , త్రాగునీరు ప్యాకెట్లు , తో పాటు వివిధ వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. మరెన్నో ఇలాంటి మానవ దృక్పథంతో అవసరమైన వారికి చేయూత అందించే దిశగా తరచూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొని, మిత్ర బృందం డాక్టర్ సుధాకర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె. శంకర్ గౌడ్, సురేందర్ గౌడ్, రవిశంకర్ గౌడ్, రవి, నరేష్, అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలిగామ గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

– గ్రామ అభివృద్దే లక్ష్యం

– గ్రామ సర్పంచ్ అభ్యర్థి సవ్వ ఉమాదేవి

సదాశివపేట, డిసెంబర్ 5, (తెలంగాణ పత్రిక )



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోగల బొబ్బిలిగామ గ్రామ సర్పంచ్ గా ఇండిపెండెంట్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. గత పదిహేళ్లుగా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి లేదని గ్రామ ప్రజలకు ఇచ్చినటు వంటి హామీలను నెరవేర్చలేదని తెలిపారు. గ్రామ ప్రజలకు ఇంతకుముందు ఎన్నికలో గ్రామంలో ఎలాంటి పనులు చేయలేదని అన్నారు. ఇప్పుడు మేము చేసే ప్రచారం వల్ల గ్రామ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వెల్లడించారు. త్వరలో గ్రామ సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదిస్తారని తెలిపారు. అలాగే సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వృద్ధులకు ఆరోగ్య భద్రత క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, అలాగే నిరుద్యోగ యువతకు తమ నుంచి ఎలాంటి సహకారమైనా లభిస్తుందని తెలిపారు. అలాగే గ్రామాలలో రైతు రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆరూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇంటింటి ప్రచారం

– గ్రామ అభివృద్దే లక్ష్యం

– గ్రామ సర్పంచ్ అభ్యర్థి బండల నాగలక్ష్మి జైపాల్

సదాశివపేట, డిసెంబర్ 5, (తెలంగాణ పత్రిక )



సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోగల ఆరూర్ గ్రామ సర్పంచ్ గా టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. గత పదిహేళ్లుగా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి లేదని గ్రామ ప్రజలకు ఇచ్చినటు వంటి హామీలను నెరవేర్చలేదని తెలిపారు గ్రామ ప్రజలకు ఇంతకుముందు ఎన్నికల సమయంలో ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు లేదా ఇల్లు ఇస్తామని గత పదేళ్లుగా వారికి ఎలాంటి ఇళ్ల స్థలాలు, ఇల్లు గాని ఇవ్వాలని లేదని తెలియజేశారు. ఇప్పుడు మేము చేసే ప్రచారం వల్ల గ్రామ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని వెల్లడించారు. త్వరలో గ్రామ సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదిస్తారని తెలిపారు. అలాగే సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వృద్ధులకు ఆరోగ్య భద్రత క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, అలాగే నిరుద్యోగ యువతకు తమ నుంచి ఎలాంటి సహకారమైనా లభిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వృద్ధులకు ఇవ్వవలసిన 4000 పింఛను గాని మహిళలకు గృహ లక్ష్మి 2500ఇవ్వడం లేదని, అలాగే గ్రామాలలో రైతు రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ జాగృతి అండగా ఉంటుంది

– తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5:





ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, జనం బాటలో జాగృతి నినాదంతో ముందుకు సాగుతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, కంపెనీల వలన వచ్చే పొల్యూషన్ ముఖ్యంగా పరికి చెరువు కబ్జా అంశంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలో రెండో అతిపెద్ద చెరువు అయిన పరికి చెరువు భారీగా కబ్జా చెయ్యబడి నష్టపోతోందని అన్నారు. చెరువు పరిరక్షణ కోసం స్థానికులు ఎన్నో కేసులు వేసినా, రాజకీయ ప్రోత్సాహంతో చెరువును కొంతమంది పూర్తిగా ఆక్రమించుకున్నారని మండి పడ్డారు. ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పటికీ నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారు? అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ గుర్తింపు రాళ్లను కూడా రియల్ ఎస్టేట్ మాఫియా తొలగించిందని ఆమె అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజకీయాలు మార్చుకుంటూనే ఉన్నారని, ఆయన అండదండలతోనే చెరువు కబ్జాలు జరిగాయని కవిత ఆరోపించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లలో అనేకం ఎఫ్‌టీఎల్ లోనే ఉన్నాయని, హైడ్రా కమిషనర్ వెంటనే చర్యలు తీసుకుని వాటిని కూల్చాలని డిమాండ్ చేశారు. "పేదల ఇళ్లే కాదు పెద్దల ఇళ్లను కూడా కూల్చే ధైర్యం మున్సిపల్ అధికారుల్లో ఉండాలి. అప్పుడే మాఫియాకు భయం కలుగుతుందని అన్నారు. పరికి చెరువు చుట్టూ ఉన్న అపార్ట్‌మెంట్లు ఇవ్వాల్సిన పార్క్ స్థలం, మున్సిపల్‌కు ఇవ్వాల్సిన గిఫ్ట్ డీడ్లు కూడా ఉల్లంఘించబడుతున్నాయని ఆమె తీవ్రంగా విమర్శించారు. "మున్సిపల్ అధికారులు ఎందుకు రియల్ ఎస్టేట్ మాఫియాతో ఇంత అండర్‌స్టాండింగ్‌లో ఉన్నారని? పరికి చెరువు పరిరక్షణ కోసం తాను ఎల్లవేళలా ముందుంటాను అన్నారు. హైడ్రా కమిషనర్ పరికి చెరువును తప్పకుండా కాపాడి వారి చిత్తశుద్ధిని చాటుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి బీసీ అధ్యక్షులు ఎత్తరి మారయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల మనోజ, శీలం వీరేందర్, సీతారం తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిల భారత 18 వ మహాసభలను జయప్రదం చేయండి

**- పెబ్ పెన్నార్ పరిశ్రమ ముందు సిఐటియు జెండా ఆవిష్కరణ**

**- పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్**

సదాశివపేట డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక)



అఖిలభారత సిఐటియు 18 వ మహాసభలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖ పట్టణంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరుగుతున్నాయని ఈ ఆల్ ఇండియా మహాసభల్లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయాలని చందాపూర్ గ్రామంలో ఉన్న పెబ్ పెన్నార్ పరిశ్రమ వద్ద సిఐటియు యూనియన్ జెండాను ఆయన ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు అనుసరిస్తూ కార్మిక చట్టాలను మొత్తం మార్చి 4 లేబర్ codesను అమల్లోకి తెచ్చింది అన్నారు ఇప్పటివరకు ఉన్న కార్మిక హక్కులు మొత్తం కాలరాస్తున్నాయి 8 గంటల పని విధానం స్థానంలో 12 అమలు చేయాలని ప్రయత్నం చేస్తుంది భవిష్యత్తులో కాంట్రాక్ట్ ఎఫ్ టి సి పేరుతో కార్మికులను యజమాన్యం పనిచేయించుకునే విధంగా చట్టాలు మార్చారు అన్నారు. స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ వర్కర్లకు జీతాలు పెంచాలని వారిని పర్మనెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిం చేందుకు ఆల్ ఇండియా సీఐటీయూ 18వ చర్చించి భవిష్యత్తు ప్లాన్ రూపొందించడం జరుగుతుంది అన్నారు. కార్మిక వర్గ పక్షపాతి కార్మిక హక్కుల కోసం పోరాడే సిఐటియు ఆల్ ఇండియా మహాసభలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ మోహన్ చారి రవికుమార్ మూర్తి నాగరాజ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సామాజిక సేవలు అభినందనీయ

**- రక్తదాన శిబిరం విజయవంతం**

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 05 ( తెలంగాణ పత్రిక )




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు,వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సామాజిక సేవలు ఎంతగానో అభినందనీయమని ఈరోజు దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు బ్యాంకు కార్యాలయాల్లో నిర్వహించడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. సకాలంలో రక్తం దొరకకపోవడంతో ఎంతోమంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అలాంటి వారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన బ్యాంకు మేనేజర్ సామల ప్రకాష్ లకు మరియు రక్తదానం చేసిన బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో భాగంగా 18 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విక్రం రెడ్డి,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది డాక్టర్ అభిషేక్, టెక్నీషియన్ ప్రమోద్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు.**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక )



నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, డిసెంబర్ 6న పిఓ,ఎపిఓలకు శిక్షణ అందిస్తున్నామని, అదే సమయంలో ఫారం 14 అందించిన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఓటర్ వివరాలు ఓటరు జాబితాలో మార్క్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఆలాట్ చేసిన పోలింగ్ అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాటులో చేసుకోవాలన్నారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ నిదానంగా జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్ నందు 4సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని, 95 గ్రామ పంచాయతీలు, 670వార్డు లకు డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా ముందస్తుగానే వారికి సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశం లో జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలి.**

**- డిసెంబర్ 6న మధ్యాహ్నం సంబంధీత మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఓటు హక్కు వినియోగం**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక )



పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత పోలింగ్ సిబ్బందికి కేటాయించిన మండలంలో శిక్షణ పూర్తి అయ్యాక డిసెంబర్ 6 న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తమ స్వస్థల మండలం (ఓటు హక్కు నమోదైన) ఎంపీడీవో కార్యాలయంకు హాజరై పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించు కోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14, ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రతులు సిబ్బంది తీసుకొని రావాలని, మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఉన్నతాధికారులు అందించిన సూచనలు పాటించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు బాల వైజ్ఞానిక్ ఇన్స్పైర్ అవార్డ్స్ - 2025

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక )



ఎన్టిపిసి జ్యోతి నగర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన్ 2025 ఇన్స్పైర్ అవార్డ్స్‌లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు వాటర్ కన్సర్వేషన్ మేనేజ్మెంట్ విభాగంలో జూనియర్ స్థాయిలో ఎన్. సాధ్వి జెసి ఆరవ తరగతి ప్రథమ స్థానం, సీనియర్ స్థాయిలో కే శృతి ప్రియ 9వ తరగతి ద్వితీయ స్థానం సాధించి కామారెడ్డి లో జరిగే రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యతోపాటు వైజ్ఞానిక రంగంలో కూడా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిస్తు న్నామని, రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ప్రపంచాన్ని, టెక్నాలజీని ఎదుర్కొనే విధంగా విద్యార్థులను తయారు చేసే విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు, అవార్డ్స్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, గైడ్ టీచర్ సదానందం ఉపాధ్యా యులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాచర్ల స్రవంతి విజయభాస్కర్ రెడ్డి తరపున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.**

సదాశివపేట,డిసెంబర్ 5, (తెలంగాణ పత్రిక)



ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచును గెలిపించడం ద్వారా మరింతగా గ్రామాభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సీసీ డ్రైనేజీ, సిసిరోడ్లు ఇలాంటి సమస్యలైనా కూడాకాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందన్నారు. నంది కంది గ్రామంలో నిర్మల జగ్గారెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింటూ గౌడ్, సంజీవరావు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## మట్టి ప్రాముఖ్యత పై అవగాహన కలిగి ఉండాలి

**- శాస్త్రవేత్త డాక్టర్ ఎ.దినేష్**



ముధోల్: 05 డిసెంబర్ (తెలంగాణ పత్రిక)

మట్టి ప్రాముఖ్యత పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, మట్టిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదని లేకపోతే ఆహారభద్రత, పర్యావరణ సమతుల్యతకు ముప్పు వాటిల్లుతుందని ముధోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.దినేష్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మట్టి దినోత్సవ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానాన్ని గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మట్టి ప్రాముఖ్యత, ఆరోగ్యం, పంట ఉత్పాదికతపై ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తు తరాల కోసం మట్టిని కాపాడుకోవాలని అన్నారు. వర్మి కంపోస్ట్, గ్రీన్ మ్యాన్యూర్, పశువుల ఎరువుల ద్వారా మట్టిలో జీవ పదార్థాలు పుష్కలంగా పెరుగుతాయి అన్నారు. దీంతో మట్టిబలం, తేమ విలువ సామర్థ్యం అనుకున్నంత స్థాయిలో ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు మట్టి నమూనా సేకరణలు, మట్టి పరీక్షలు, మట్టి రకాల గుర్తింపుపై వివరించారు.

## 36 వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 36వ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి కోకొండ జగన్ రామాంజనేయులు ఫోటో బాలు ముధం శ్రీనివాస్ యాదవ్ శ్యామ్ మొదలగు వారు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ చేసిన భక్తుల నియమాచరణ సేవా భావాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తారని కొనియాడారు.

## 7న జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల సాఫ్ట్‌బాల్ పోటీలు..

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో ఈ నెల 07వ తేదీ ఆదివారం జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల సాఫ్ట్‌బాల్ పోటీలు జరుగనున్నాయని సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట ఉమా పతి, కార్యనిర్వహణ కార్యదర్శి భాష బోయిన వాసు, కోచ్ అనూష తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు మైదానానికి హాజరుకావాల్సిందిగా సూచించారు. ఈ పోటీలకు అర్హత కలిగిన వారు 01-01-2011 నుండి 31-12-2013 మధ్య జన్మించిన క్రీడాకారులై ఉండాలని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## గెలుపే లక్ష్యంగా బిజెపి

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 5



ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్ర పురం రైతు వేదిక నందు వీరభద్రవరం పంచాయతీ నుండి సోలం చంటి బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు రా మెల్ల రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ అనుసరించిన విధివిధానాల్లో అందరూ పాటించాలని చర్చించారు బిజెపి పార్టీ అభ్యర్థి సోలం చంటిబాబు ని గెలిపించే విధంగా ఏర్పాటు చేసి గెలిపే ధ్యేయంగా ప్రజల్లోకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు తోట సతీష్, సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి, మండల సెక్రెటరీ రామిల్ల రాజు, ఎస్టి మోర్చే ప్రధాన కార్యదర్శి కుంజ నరేంద్ర, రెండవ వార్డు సభ్యులు రాజేశ్వరి, మాటూరు ముత్తయ్య, రా మెల్ల దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## సర్పంచ్ అభ్యర్థిగా ఏరుకొండ రజని నామినేషన్



**ఆత్మకూర్ : డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఏరుకొండ రజని రవీందర్ గౌడ్ శుక్రవారం ఆత్మకూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ప్రతి ఒక్కరూ నన్ను దీవించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ సమస్యల పైన పోరాడి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు.

## నేడు ముధోల్ లో అయ్యప్ప మహా పడిపూజ

**- గురుస్వామి పోతన్న యాదవ్**

**ముధోల్:05 డిసెంబర్ (తెలంగాణ పత్రిక)**



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లోని శ్రీపశుపతినాథ్ ఆలయ ప్రాంగణ ంలో శనివారం ఉదయం 9గంటలకు అయ్యప్ప మహా పడిపూజ కార్య క్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందని ముధోల్ అయ్యప్ప సేవా సమితి గురుస్వామి పోతన్న యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సామూహిక మహాపడిపూజ కార్యక్రమాని కి బ్రహ్మశ్రీ సుబ్బారావు గురు స్వామి చేతులు మీదుగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహా పడిపూజ కార్యక్రమానికి నిర్మల్, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్‌తో పాటు నియోజకవర్గ కేంద్రం లోని ఆయా మండలాల నుండి అయ్యప్పస్వాములు పెద్ద సంఖ్యలలో హాజరవుతారన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

## డిసెంబర్ 7వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా

**- కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక**

బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డిసెంబర్ 7వ తారీఖున ఇందిరాపార్క్ వద్ద జరగబోయే మహాధర్నా కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని పార్టీ పతాధికారులు మోర్చాల అధ్యక్షులు డివిజన్ కమిటీ సభ్యులు శక్తి కేంద్రం ఇంచార్జ్ లు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ భారీ ఎత్తున హాజరై మహాధర్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రఘురాం నేత శంకరయ్య గౌడ్ భూపాల్ రెడ్డి శ్రీధర్ రావు ప్రేమ్ నాథ్ జైపాల్ రెడ్డి రవిశంకర్ మహేష్ గౌడ్ నందకిషోర్ చిత్రంజన్ శ్రీనివాస్ శర్మ వెంకట్ రెడ్డి మధుసూదన్ రెడ్డి మహిళా నాయకురాలు దేవిక నాయకులు మహేందర్ రెడ్డి కాంతారావు ప్రభాకర్ యాదవ్ రాజేంద్ర ప్రసాద్, నరసింహారెడ్డి గోపి రమేష్ మధుసూదన్ రెడ్డి శ్రీనివాసరావు కిషోర్ మురళి విజయ్ సురేష్ కుమార్ భాను శివకుమార్ సంజీవ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన

**ముధోల్: 05 డిసెంబర్ (తెలంగాణ పత్రిక)**



మండలంలోని విట్టోలి తాండలో శనివారం జై వీర్ హనుమాన్ విగ్రహ ప్రతి ష్టాపనను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పౌరా దేవి పీఠాధిపతి శ్రీ శేఖర్ మహారాజ్ చేతుల మీదుగా నూతన ఆలయంలో శంకుస్థాపన చేశారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా యజ్ఞం, భోగ్ బండార నిర్వహించి జై వీర్ హనుమాన్ ప్రతిష్టించి ప్రత్యేక పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎన్నికల అప్పీల్ కేసు గెలిచిన సర్పంచ్ అభ్యర్థి ఇందిరా. న్యాయవాది ఉయ్యాల నర్సయ్య

**కోదాడ: డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)**



కోదాడ ఎన్నికల అప్పిలేట్ అధికారి వీఆర్వో, ఆర్డీఓ ముందు నామినేషన్ చెల్లుబాటు కాదనే (ఇన్ వ్యాలుడ్)విషయంలో మునగాల మండలం నర్సింహు లగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుంచం ఇందిరా గెలిచినట్లు ఆమె న్యాయవాది ఉయ్యాల నర్సయ్య తెలిపారు. మునగాల మండలం రేపాల క్లస్టర్ లోని నర్సింహులగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి సీపీఎం బలపరిచిన అభ్యర్థి కుంచం ఇందిరా నర్సయ్య ఈనెల 2 వ తారీకున హైకోర్టు ఉత్తర్వుల మేరకు నామినేషన్ దాఖలు చేశారు. ఆమె నామినేషన్ ను 3 వ తేదీన రేపాల క్లస్టర్ స్టేజ్1 ఎన్నికల అధికారి పరిశీలన చేసిన అనంతరం,ఆమె ఓటు సెప్టెంబర్ నెలలో నమోదు కాలేదని,తనకు ఇచ్చిన ఓటర్ లిస్టు నందు ఆమెకు ఓటు లేనందున ,ఆమె నామినేషన్ చెల్లుబాటు కాదని ప్రకటించారు. నామినేషన్ చెల్లదంటూ ప్రకటించిన రేపాల క్లస్టర్ ఎన్నికల అధికారి నిర్ణయం పై న్యాయవాది ఉయ్యాల నర్సయ్య కోదాడ ఎన్నికల అప్పిలేట్ అధికారి వీఆర్వో, ఆర్డీఓ సూర్యనారాయణ ముందు 4,వ తారీకున అప్పీల్ వేసి,ఎన్నికల నోటిఫికేషన్ నాటికే ఆమె ఆ గ్రామంలో ఓటర్ గా నమోదు అయి ఉన్నారని,ఆమెకు పోటీ చేసే అర్హత ఉందని,హైకోర్టు అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకునే ఆర్డర్ (డబ్ల్యు పి) నంబర్ ఇచ్చారని న్యాయవాది తన వాదనలు వినిపించారు. అప్పీల్ అధికారి సూర్యనారాయణ అన్ని అంశాలను పరిశీలించి, పై అధికారులు కలెక్టర్, ఎన్నికల కమిషనర్ లతో సంప్రదించి,చర్చించిన అనంతరం ఆమె నామినేషన్ చెల్లుబాటు అవుతుందని తీర్పునిచ్చారు. వెంటనే ఆమె నామినేషన్ చెల్లుబాటు కు చర్యలు తీసుకుంటూ,కుంచం ఇందిరా నర్సింహు ల గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల అధికారులను అదేశిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.దీనితో కుంచం ఇందిరా ఆమె భర్త కుంచం నర్సయ్య ఆ గ్రామ సీపీఎం నాయకులు, సీపీఎం బలపర్చిన వార్డు మెంబర్ల అభ్యర్థులు అందరూ కలిసి ఎన్నికల అధికారులను కలిసి,ఆర్డర్ కాపీలను అందజేసినారు. కేసు గెలిపించిన ఉయ్యాల నర్సయ్య ను సీపీఎం నాయకులు అభినందించారు.

## శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానము దేవాదాయ ధర్మాదాయ శాఖ

**- సీల్ టెండర్ - బహిరంగ వేలం ప్రకటన**

**కొడిమ్యాల డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక.**



జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలం, నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానములో క్రింద పేర్కొన్న హక్కుల అమ్మకానికి సీల్ టెండర్ అలాగే బహిరంగ వేలం09-12-2025 (మంగళ వారం)నాడు నిర్వహించబడును. హక్కు. పట్టె నామాలు / కోరమీసాలు అమ్ముకునే హక్కు డిపాజిట్ సొమ్ము. 1,00,000/- (డిమాండ్ డ్రాఫ్ట్ మాత్రమే) కాలపరిమితి :27-01-2026 నుండి 02-02-2026 వరకు. ఇచ్చట తెలియజేయబడునది. ఏమనగా, పై విధముగా డిపాజిట్ సొమ్ము చెల్లించిన వ్యక్తులే పాటలో పాల్గొనగలరు.టెండర్ ఫారములు దేవస్థానంలో 08-12-2025నుండి అందుబాటులో ఉంటాయి.ఫారం రుసుము. 200/-భరించిన టెండర్ ఫారములను 09-12-2025 ఉదయం 10:30 గంటలలోపు సీల్ చేసి టెండర్ బాక్సులో వేయగలరు.బహిరంగ వేలం అదే రోజు, అంటే 09-12-2025 ఉదయం 11:00 గంటలకు నిర్వహించబడును.సీల్ టెండర్ మరియు బహిరంగ వేలంలో వచ్చిన పాటలను తులన చేసి, అత్యధిక పాట వచ్చిన వ్యక్తికి హక్కు కట్టబెట్టబడును. పాటకు సంబంధిన షరతులు వేలం ప్రారంభానికి ముందు చదివి వినిపించబడును. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించగలరు. గమనిక. డిపాజిట్ సొమ్ము 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో మాత్రమే అనుమతించబడును. ప్రకటన నకళ్లు క్రింది కార్యాలయాలకు పంపించబడినవి. దేవస్థానం నోటీసు బోర్డు.సహాయ కమిషనర్, దేవాదాయ.



ధర్మాదాయ శాఖ కార్యాలయ నోటీసు బోర్డు.గ్రామ పంచాయితీ, నల్లగొండ నోటీసు బోర్డు తహాశీల్దార్ కార్యాలయం,కొడిమ్యాల.మండల అభివృద్ధి కార్యాల యం కొడిమ్యాల. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కొడిమ్యాల సదరు రోజున బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా కోరడమైనది.

## సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.**

**ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**




శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ మొదట, రెండో విడత నామినేషన్ల స్వీకరణ దాఖలైన నామినేషన్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ రోజుతో ముగియనుండగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సుల అంశాల పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మొదటి దశ పోలింగ్ కు కావల్సిన బ్యాలెట్ పత్రాలను సంబంధిత ఎం .పి.డి.ఓ లకు అందజేయడం జరిగిందని వివరించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిపుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు, సర్వీస్ ఓటర్లు, టి పోల్ లో ఎప్పటికపుడు నమోదు చేయడం జరుగుతుందని తదితర అంశాల పై సన్నద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం కమిషనర్ కు వివరించారు. ప్రతి మండల ఎం.పి.డి ఓ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పేపర్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ ప్రాచీన వైద్య విధానాలకు పూర్వవైభవం తధ్యం: ఆలే శ్యామ్ కుమార్

**- కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో ఆయుఃవృద్ధి వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభం..**

**- అందుబాటులోకి హోమియో, న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపీలు..**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 05,(తెలంగాణ పత్రిక)**






భారత్ లో ప్రాచీన వైద్య విధానాలకు తిరిగి ఆదరణ లభిస్తుండటం శుభ సూచకమని అఖిల భారత ధర్మ జాగరణ సహ ప్రముఖ్ ఆలే శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. కొండాపూర్ రాజరాజేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుఃవృద్ధి హోమియోపతిక్ అండ్ వెల్‌నెస్ క్లినిక్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించి, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయుఃవృద్ధి వ్యవస్థాపకురాలు డాక్టర్ సింధు భైరవి, ఫైనాన్స్ డైరెక్టర్ మనోహరి, మ్యూజిక్ థెరపిస్ట్ వశిష్ట రామ్, సలహాదారులు చింతకింది గోవర్ధన్ గౌడ్ లను ఆలె శ్యామ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. శేరిలింగంపల్లి ప్రాంత వాసులకు అధునాతన హోమియోపతి సేవలతో పాటు న్యూట్రిషనల్, యోగ, మ్యూజిక్ థెరపిలను అందుబాటులోకి తీసుకురావడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఒకవేళ అనారోగ్యం బారిన పడ్డప్పుడుప్రాథమిక దశలోనే ఆయుర్వేదం, హోమియోపతి లాంటి సాంప్రదాయ వైద్యంను ఎంచుకోవాలని సూచించారు. భారతీయ జీవన విధానంలో ప్రాచీన వైద్య విధానాలు ఎన్నో అందుబాటులో ఉండేవని అందులో విశిష్టమైనది మ్యూజిక్ థెరపీ అని అన్నారు. రాగాలను ఉపయోగించి రోగాలను నయం చేసే ప్రాచీన పద్ధతి కాలక్రమంలో కనుమరుగైనప్పటికీ ఇటీవల మళ్లీ ప్రాధాన్యతను సంతరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. కరోనా తర్వాత మన ప్రాచీన సాంప్రదాయ వైద్య విధానానికి తిరిగి ఆదరణ లభిస్తుండడం, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడం మనకెంతో గర్వకారణమని అన్నారు. వెల్‌నెస్ సెంటర్ లోని వివిధ విభాగాల ను అతిథులుగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బాల్ద అశోక్, యోగా శిక్షకులు, సీనియర్ జర్నలిస్ట్ పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రాఘవేంద్ర రావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు హోమియో వైద్య ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# గ్రామ పంచాయితీల చిచ్చు: మంచి కుటుంబాలు చిన్నాభిన్నం

**సంగారెడ్డి డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లాలోని కాకుండా తెలంగాణలో మొత్తానికి చిచ్చు పెడుతున్న పంచాయతీ ఎన్నికలు. రూపాయి రూపాయి.. నువ్వు ఏం చేస్తావంటే హరిశ్చంద్రుడు చేత అబద్ధం ఆడిస్తాను అని చెప్పిందట, ఇది ఆ నలుగురు సినిమాలోని డైలాగ్ ఇప్పుడు రాజకీయమా నువ్వు ఏం చేస్తున్నావు అంటే తల్లి కూతుర్లు, అన్నా చెల్లెలు, తండ్రి కొడుకులు, బావ మరదలా, అక్క చెల్లెల మధ్య చిచ్చు పెడుతు ఒదని చెప్తుంది. పంచాయతీ ఎన్నికలు అంటేనే గ్రామాల్లో పెద్ద చిచ్చు పెట్టడం. అది వినడానికి ఊరందరికీ సరిపోని విధంగా ఉంటుంది ఒక గ్రామం అంటే 1000 ఓటర్ లేదా 1500 ఓటర్లు ఉంటారు చిన్న గ్రామం అయితే ఎనిమిది వందల ఓటర్లు ఉంటారు. వీరందరికీ చిచ్చుపెట్టేది పంచాయతీ చిచ్చు ఇదే. ప్రజలను మోసం చేయడం లో పెద్ద పంచాయతీ పంచాయతీ ఎన్నికలు. అన్నదమ్ములను విడదీసి, అక్క చెల్లెలను పారదోలి, భార్యాభర్తల మధ్య చిచ్చులు పెట్టి పంచాయతీ ఎన్నికలు కూడా ఇలాంటి వర్షాలు కలుపుతున్నాయి. అలాంటప్పుడు ప్రజలు ఏ పార్టీకి ఓటేయాలి ఏం




చేయాలి అని సంధిద్దరంలో ఉన్నారు. ప్రతి ఊర్లో ప్రతి వాడలో జరుగుతున్నటువంటి ఇలాంటి సంభాషణలు ప్రభుత్వానికి వినిపించడం లేదా. ప్రభుత్వాలు కోర్టులు, లాయర్లు, విని వినోద్ గా ఉంటున్నారు ఎందుకు ఈ చిచ్చు. ప్రతి దాంట్లో చిచ్చుపెట్టేది ప్రభుత్వమే, కానీ మేము ఏమి చేయలేము అని చెప్పడం కూడా ప్రభుత్వమే, ఇలాంటి ప్రభుత్వాలు అబద్ధాలు చెప్పుకుంటూ పోతూ ఎంతకాలం గడుపుతాయి ఏం చేస్తాయి అని అంశంపై విచారణ జరిపించ వలసిన అంశం ఉంది. పంచాయతీ ఎన్నికల్లో చెన్నై చిన్న కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నాయి ఎందుకంటే ఒకరికి ఒక మాట ఒకరికి ఒక మాట చెప్పడంలో అందరిలోనూ సరి చేసుకుని జ్ఞానం ఉండకపోవచ్చు ప్రతి విలేజ్లో ఉన్న వ్యవసాయదారులు కూలీలు, చేస్తున్నటువంటి వ్యవసాయ పనులు వారికి అర్థం కాకపోవచ్చు కానీ రాజకీయ నాయకులు మాత్రం తెలివిగలవారు, ఆలుమగల మధ్య చిచ్చుపెట్టి ఇద్దరి చేత టిక్కెట్లు వేయించి పంచాయతీ నుంచి నువ్వే సర్పంచ్ అని ధీమాతో వారికి పగడ్బందీగా చెప్పి ఏపిస్తారు. ఆరోజు నుంచి ఇంట్లో సురువవుతుంది చిచ్చు. ఇలాంటి శిక్షలు మారాలంటే గవర్నమెంట్ మారాలి ప్రజా ప్రభుత్వాలు మారాలి ప్రజలు మారాలి అందులో ఉన్నటువంటి (యువకులు ముందుకు రావాలి) ఇలాంటి పరిపాలనలు చేయరాదని యువకులు ముందుకు వచ్చి మేము సైతం ఉంటామని ప్రతి విలేజ్లో యువత ముందుకు వచ్చి మేముంటామని అంశం పై ప్రశ్నించే గొంతును నొక్కేయడంలో ముందంజలో ఉండాలని యువకులు కోరుకుంటున్నారు. చిన్నచిన్న కుటుంబాలను చిన్నా భిన్నం చేయడంలో ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి లేదంటే యువకులు ముందుకు వచ్చి తొక్కే పరిస్థితి వస్తే రాజ్యాంగంలోని అంశాలన్నీ బయటికి వస్తాయి. అలాంటప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాజ్యాంగం పట్ల ఉన్నటువంటి అధికారులు ఏమి చేస్తారు అని ప్రశ్నగా మిగిలిపోతుంది.

# కోదాడ నియోజకవర్గంలో కట్టుదిట్టమైన నిఘా.

**- ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా ఆరు చెక్‌పోస్టులు**
**- గ్రామపంచాయతీ ఎన్నికల భద్రత పకడ్బందీ 77 సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా**
**- అనుమతి లేకుండా దాన్యం తీసుకొని రాష్ట్రంలోకి రాకండి**
**- కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి**

**కోదాడ : డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)**

కోదాడ నియోజకవర్గంలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ, అక్రమ రవాణా విషయాల పై జిల్లా ఎస్పీ ఆదేశాల నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల నుండి అనుమతి లేకుండా ధాన్యం రాష్ట్రం లోకి ప్రవేశించకుండా ఆరు ప్రధాన చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద 24గంటలపాటు పోలీస్ సిబ్బంది నిఘా కొనసాగి స్తూ, అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు వివరించారు. అనుమతి లేకుండా లేదా సరైన



పత్రాలు లేకుండా రాష్ట్రంలోకి ధాన్యం రవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు ఏడు లారీలు, ఒక ట్రాక్టర్‌పై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. సివిల్ సప్లయ్స్ శాఖతో దగ్గరగా సమన్వయం చేస్తూ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగు తున్నట్లు చెప్పారు. మరెవరు అనుమతి లేకుండా ధాన్యం రవాణా చేస్తే క్షమించేది లేదని, వెంటనే కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఇక ఎన్నికల నేపథ్యం లో తీసుకున్న చర్యలను వివరించిన డీఎస్పీ, సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న రెండు, మూడు విడతల గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక ను సిద్ధం చేసినట్టు తెలిపారు. కోదాడ నియోజక వర్గం మొత్తం 120 గ్రామ పంచాయతీలను పరిశీలించగా, వీటిలో 77 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరింపజేసి, నిఘాను పెంచినట్టు తెలిపారు. ప్రజల్లో ఎన్నికలపై, శాంతిభద్రతలపై అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ వినూత్న చర్యలు చేపట్టిందని చెప్పారు. పోలీసుల కళాజాత బృందం గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు చట్టపరమైన అవగాహన, ఎన్నికల నిబంధనలు, అక్రమ రవాణాపై శిక్షలు వంటి అంశాలపై చైతన్యం కల్పిస్తున్నట్టు వివరించారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు మరింత బలపడతాయని, అందరూ చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.జిల్లాలో నేర చర్యలను అరికట్టేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని, ఎలాంటి ఘటన జరిగిన వెంటనే చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక పహారా బృందాలు, మొబైల్ పార్టీలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల కాలంలో గానీ, సాధారణ రోజుల్లో గానీ, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి డీఎస్పీ స్పష్టం చేశారు.

# పాయం మాట తప్పారు....? ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

**మణుగూరు డిసెంబర్ 5, తెలంగాణ పత్రిక..**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిడిపి మద్దతు తో విజయం సాధించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆ పార్టీకి ఇచ్చిన మాట తప్పినా కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇచ్చిన మాటకి కట్టుబడి ఉందని డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భం గా విషయం పై స్థానిక కాంగ్రెస్ నాయకులు పుచ్చ కాయల శంకర్, కెవి రావులు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు స్నేహపూర్వక మైత్రిని కొనసాగిస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపుకు సంపూర్ణ సహకారం అందించడం జరిగిందని, అదే రోజు అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నో ఇబ్బందులకు గురిచేసి



ఒత్తిడిలు తెచ్చినా, వారి బెదిరింపులకు తలొగ్గకుండా ఎమ్మెల్యే గెలుపు కోసం తీవ్రంగా కష్టపడ్డామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తమ మద్దతు పూర్తిగా ఉంటుందని సమితి సింగారం గ్రామ పంచాయతీ సిట్టింగ్ సర్పంచ్ స్థానాన్ని తిరిగి గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట తప్పడంతో, గత్యంతరం లేక టిడిపి నాయకులు అందరం కలిసి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య దృష్టికి తీసుకు వెళ్లడంతో, ఆరోజు చర్చల్లో ఉన్న డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య తో పాటు రాష్ట్ర పార్టీ నాయకులు ఇచ్చిన మాటకు కట్టుబడి టిడిపి అభ్యర్థి బచ్చల భారతి గెలుపు కోసం ప్రచారం చేయడం జరుగుతుందని నాడు ఇచ్చిన మాటను తిరిగి ఈరోజు బ్రహ్మయ్య గుర్తు చేసి పూర్తి భరోసా కలిగించారని అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో టిడిపి సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతిని భారీ మెజారిటీతో గెలిపించి తమ నైతికతను చాటుకుంటాం అని పేర్కొన్నారు. ఏది ఏమైనా దమ్ము, ధైర్యంతో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు వచ్చినా ముందుకు సాగుతున్న బ్రహ్మయ్య నాయకత్వంలో తామంతా సైనికుల్లా పనిచేస్తామని పిలుపునిచ్చారు.

# ఈశ్వరా చారి మరణానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం : బొడ్డు ఏసుబాబు

**పినపాక.డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)**

సాయి ఈశ్వర్ చారి మరణం యావత్ తెలంగాణ రాష్ట్ర బీసీ సమాజాన్ని, దేశప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందని బీసీ రాజ్యాధికార పార్టీ భద్రాద్రి జిల్లా సెక్రటరీ బొడ్డు ఏసుబాబు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హైదరాబాదు - వరంగల్ జాతీయ రహదారిపై కూకట్పల్లి కి చెందిన సాయి ఈశ్వర చారి తన ఒంటిమీద పీర్జాదిగూడలో నడిరోడ్డుపై తన ఒంటిమీద పెట్రోల్ పోసుకొని నిప్పు అంటిచు కున్నాడని, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్ ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి రిజర్వేషన్ ఇవ్వకపోవడానికి జీర్ణించుకోలేక ఒక బీసీ బిడ్డ ప్రాణత్యాగానికి సిద్ధపడటం జరిగిందని, రిజర్వేషన్ పేరుతో డ్రామాలాడుతూ యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల్ని అయోమయానికి గురి చేసిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి బీసీలకు క్షమాపణ చెప్పి మరణించిన సాయి ఈశ్వర చారి కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణా రాజ్యాధికార పార్టీ, బిసి



సంఘాలు డిమాండ్ చేస్తున్నా యన్నారు. రిజర్వేషన్ కోసం బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులు అందరూ రోడ్లమీదకు వచ్చి అందరూ నిరసన కార్యక్రమాలలో పాల్గొనాలని లేదంటే ఈ ప్రభుత్వానికి.బీసీలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## 50 వేలకు మించి డబ్బు తరలి స్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని

**- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**



**వెల్దుర్తి మండల ప్రతినిధి, డిసెంబర్, 05 (తెలంగాణ పత్రిక):**

50వేలకు మించి డబ్బు తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి సూచించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చివరి దశ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఆయన శుక్రవారం పరిశీలించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగుస్తుందని, రేపు నామినేషన్ల పరిశీలన ఫిర్యాదులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజల సహకరించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా డబ్బు, మద్యం తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక బృందాలు తనిఖీ నిర్వహిస్తున్నాయని ఎవరైనా 50 వేలకు మించి తరలిస్తూ పట్టుబడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఉమాదేవి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పాపని రూపా దేవి నామినేషన్ దాఖలు




**ఆత్మకూర్: డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బల పరిచిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం పాపని రూపా దేవి రవీందర్ శుక్రవారం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రాన్ని అత్యంత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని గ్రామ అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలు అభివృద్ధి చేసే వారికి తమ అమూల్యమైన ఓటును వినియోగించుకొని తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వారి వెంట టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

## దేవేందర్ నగర్ జేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా పిట్ల మల్లేష్**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 5 :**

దేవేందర్ నగర్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన జేఏసీ ఆల్ కమిటీ సమావేశంలో పదవుల భర్తీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ బస్తీ, బతుకమ్మ బండ, నరసింహ బస్తీ, రాక్ వ్యూ ఎంక్లేవ్, రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్-వెస్ట్, ఫేస్-2, శివసాయి హిల్స్, శివపురం కాలనీ, హనుమాన్ కాలనీ, శివయ్య బస్తి, కట్ట మైసమ్మ బస్తి, గాలి పోచమ్మ బస్తి, భవాని నగర్, మల్ల మల్లారెడ్డి నగర్ ఫేస్-2, బంధా నవాద్ బస్తి, గణేష్ నగర్ తదితర ప్రాంతాల ప్రతినిధుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీ పిట్ల మల్లేష్‌ని, చైర్మన్‌గా సాతల గోపాల్‌ని, జనరల్ సెక్రటరీగా ఎస్. విటల్‌ను, ట్రెజరర్‌గా రాయల సూర్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుగ్రీవుడు ముదిరాజ్, బోదాస్ శ్రీను, పూలమ్మ, హెచ్.కే. హుస్సేన్, కె. భాస్కర్, రాఘవేంద్ర గౌడ్, ఎస్.కె. హుస్సేన్, వి. హనుమంత్ నాయక్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి పథంలో నడిపిస్తా : సర్పంచ్ అభ్యర్థి తాటి సుచరిత.



పినపాక,, డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, సీతారాంపురం పంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి సుచరిత పెంటన్నగూడెం గ్రామంలో కార్యకర్తలతో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేయడం జరిగింది ఈ కార్యక్రమం సీతారాంపురం పంచాయతీలో వార్డ్ అభ్యర్థులుగా బరిలో ఉన్న కణితి విజయలక్ష్మి. కణితి శ్రీవిద్య. సనప అరుణ.కొమరం మమత సోడే సీతారాములు, సనప లక్షయ్య, బొమ్మరాసి పల్లి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో ఈ ప్రచార కార్యక్రమం విజయవంతం చేయడమైనది. ఈ సందర్భంగా తాటి సుచరిత్ర మాట్లాడుతూ ,పెంటన్నగూడెం, గ్రామంలో ఉన్న సి సి రోడ్ కి ఇరువైపులా గ్రావెల్ పోయించి కరెంట్ సమస్యని,పారిశుద్ధ సమస్యలను, ప్రభుత్వ అధికారుల సహాయంతో ఎన్నో సంవత్సరాలుగా వైకుంఠ దామానికి రహదారి సౌకర్యం సమస్యను పరిష్కరించే దిశగా పూర్తి బాధ్యతను తీసుకొని ప్రతి ఇంటికి న్యాయం చేస్తాను అని హామీ ఇచ్చారు. ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ తో సర్పంచ్ గా గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరు ను అభ్యర్థించారు.

## ఘనంగా ఎక్సలెంట్ భాష హై స్కూల్ ఫౌండర్ అఫ్జల్ భాష జన్మదిన వేడుకలు




పినపాక, డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)

ఎక్సలెంట్ భాష హై స్కూల్ ఫౌండర్ అఫ్జల్ భాష జన్మదిన వేడుకలు ఏడూళ్ళ బయ్యారం ఎక్సలెంట్ భాష హై స్కూల్లో ఘనంగా జరుపు కున్నారు. ఆయన జన్మదిన వేడుక సందర్భంగా ,ఏడూళ్ళ బయ్యారం ఎక్సెలెంట్ భాషా హై స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ కేక్ కట్ చేసి ఆ పాఠశాల పిల్లలకు చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులు అంకిత భావంతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్స్ ఖాదర్ షరీఫ్, యాకుబ్ షరీఫ్,నరసారెడ్డి,నరేంద్ర, ప్రిన్సిపల్సురేష్ ఉపాద్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ ఇంచార్జ్ సునీతకు శుభాకాంక్షలు తెలిపిన రమేష్, రాజేందర్



కూకట్పల్లి డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక)

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ ఇంచార్జ్ సునీత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రమేష్ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ ప్రభృతులు మర్యాద పూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్, పోతుల రాజేందర్ మాట్లాడుతూ, శ్రీ శ్రీ హెూలిస్టిక్ ఆసుపత్రి తరఫున సునీత పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ విశేషంగా కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకోవద్దు

- తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ విలువలను కాపాడుకోండి.
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎదుగుదల పై బురద చల్లడం అవివేకం.
- మద్దతు లేని కాంగ్రెస్ పార్టీ కండువాలతో ప్రచారం హాస్యాస్పదం.
- పిరినాకి నవీన్ కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు.

మణుగూరు డిసెంబర్ 5, తెలంగాణ పత్రిక.

మణుగూరు మండలానికి చెందిన మేజర్ గ్రామపంచాయతీ సమితి సింగారం తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ సర్పంచి బచ్చల భారతి రెండుసార్లు సర్పంచ్ గా ఎన్నికై నేటికి పంచాయతీ అభివృద్ధికి నోచుకో లేదు. అయినా తిరిగి మూడవ సారి తానే సర్పంచిగా ఉంటాను అనే మూఢ నమ్మకంతో,కాంగ్రెస్ పార్టీ తనకు మద్దతు పలుకు తుందని, ఎవరో చెప్పిన మాటలను పట్టుకొని తన కార్యకర్తలను వెంటవేసుకొని కాంగ్రెస్ పార్టీ కండువాలను మెడలో ధరించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ స్థానిక హనుమాన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశం లో ఎద్దేవా చేశారు. జాతీయ పార్టీగా చెప్పుకుంటున్న తెలుగుదేశం పార్టీ నైతిక విలువలను కాపాడకపోగా



ఆ పార్టీ విలువను భ్రష్టు పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ ద్వారా కాంగ్రెస్ పార్టీ మద్దతు కోరడం, అందుకు ఫలితంగా పంచాయతీ ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించడం కోసం తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతామని నాడు నాయకులు ఇచ్చిన హామీ వాస్తవమే, కానీ నేడు జరగబోయే పంచాయతీ ఎన్నికలలో రెండుసార్లు తెలుగుదేశం పార్టీ వారికి సమితి సింగారం నుండి ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ల నియామకం కోసం పూర్తి మద్దతు తెలియజేస్తామని చర్చలు జరిపిన సంగతి అందరికి తెలిసిందే.. అయితే మాజీ సర్పంచి బచ్చల భారతి తనకు సర్పంచి పదవి కావాలని భీష్మించుకు కూర్చోవడం సరైన నిర్ణయం కాదని కాంగ్రెస్ పార్టీ తెలియజేసినట్లు తెలిపారు. రెండుసార్లు. మేజర్ గ్రామపంచాయతీ సమితి సింగారంలో సరైన అభివృద్ధి జరగలేదని దృష్ట్యా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిని బరిలో దింపి అతనిని గెలిపించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి నిధులు మంజూరు చేయించి గ్రామ పంచాయతీని పూర్తి అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. అయితే మేజర్ గ్రామపంచాయతీ సమితి సింగారం పంచాయతీలో రెండుసార్లు తెలుగుదేశం పార్టీ తరపున సర్పంచ్ గా ఎన్నికై, పంచాయతీ నేటికీ అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసినా గొంగళి అక్కడే అన్నచందంగా ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సంగతి మరిచిపోయి, ప్రజల విశ్వాసం కోల్పోయి తిరిగి తానే సర్పంచి అవుతానని నమ్మ బలుకుతూ చిట్టి పేరు చెప్పి కాయలు అమ్ముకున్నట్లు చందంగా జాతీయ తెలుగుదేశం పార్టీ లో ఉంటూ రెండుసార్లు ఆ పార్టీ జెండాపై సర్పంచ్ గా గెలిచి మద్దతు ఇవ్వని జాతీయ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని ప్రజల ను మాయమాటలతో ప్రచారాలు నిర్వహించడం ఇప్పటికైనా మానుకోవాలని అదేవిధంగా మెడలో నుంచి కాంగ్రెస్ కండువా తీసేసి టిడిపి కండువా వేసుకొని ప్రజల విశ్వాసంతో ఓట్లు సంపాదించి గెలవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ ఈ సందర్భంగా హితోపదేశం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి. పాలమూరు రాజు, సౌజన్య, కాటబోయిన నాగేశ్వరరావు కుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సమీక్ష నిర్వహించినజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలి .

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక )

విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెల పాఠశాలలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపాఠశాల పర్యవేక్షణలో అభ్యాసన అభివృద్ధి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ పిల్లల్లో అభ్యాసనాభివృద్ధి కార్యక్రమాల ను సమర్థవంతంగా అమలు చేయడానికి మండల విద్యాధికారులు యం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతి నెలా పాఠశాలలను పరిశీలించి, సమీక్ష చేయాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలోని 14 మంది మండల విద్యాధికారులు, 36 మంది కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తమ పరిధిలోని పాఠశాల



లలో ప్రతి నెలా మానిటరింగ్ నిర్వహించి, బోధనా ప్రక్రియలో ఉన్న లోటుపాట్లను గుర్తించి, సమీక్షా నివేదికను సిద్ధం చేసి, జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి సిలబస్ను నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని, అలాగే స్టడీ అవర్స్ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించా లని కోరారు ఆన్లైన్ డేటా ఎంట్రీని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. అకాడమిక్ ప్యానల్ బృందాలు ఇటీవల పాఠశాలలలో నిర్వహించిన పరిశీలనలో ఉపాధ్యాయుల బోధనా తీరు, పాఠశాల నిర్వహిస్తున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం, తరగతి గదిలో గమనించిన లోపాలు ఉపాధ్యాయులకు ఇచ్చిన మెరుగుదల సూచనలు అంశాలపై సమగ్ర నివేదికను పరిశీలించామని కలెక్టర్ అన్నారు. తదుపరి, ఆ సూచనలు పాఠశాలలో అమలు అయ్యి అభ్యాసన ఫలితాల్లో ఎంత మేర మెరుగుదల వచ్చింది అనే అంశాలను ఒక నెల తరువాత తిరిగి పరిశీలించాలని, అదేవిధంగా, ప్రతి పాఠశాలను నిరంతరం మానిటర్ చేస్తూ, అవసరమైన సందర్భంలో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. హెడ్మాస్టర్లతో కూడా ప్రత్యేకంగా నెలవారీ సమీక్షలు నిర్వహించి, పాఠశాల ప్రగతిపై పూర్తి వివరాలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇంటింట ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి స్నేహ

- మార్పు కోసం నూతన టెక్నాలజీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

కోదాడ: డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి బల్గూరి స్నేహ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఎన్నుకోవాలని ఆమె గడపగడపకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణపవరం గ్రామంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించడమే నా లక్ష్యమని తెలిపారు ప్రతి ఇంటిలో అక్షరం ఆరోగ్యం ఆర్థిక అభివృద్ధి దిశగా పనిచేసే మీ అందరి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మీ పిల్లలకు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని అలాగే ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇంగ్లీష్ గణితం కంప్యూటర్ కోడింగ్ లను సరళమైన పద్ధతుల్లో నేర్పించేందుకు తన వంతు కృషి చేస్తానని గతంలో అంబేద్కర్ ఆశయ సాధన ఫౌండర్ చైర్మన్ గా పనిచేసి ఎంతో



మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తు అందించిన అనుభవం ఉందని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న కుటుంబాలలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన వాతావరణం కోసం కృషి చేస్తానని ఆరోగ్యం లేని అభివృద్ధి వ్యర్థమని గ్రామాభివృద్ధికి హార్దిక వనరులు సమకూర్చుకొని గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న ముస్లిం బజార్ నుండి చెరువు కట్ట వైపు దాకా డబల్ లైన్ బ్రిడ్జి, నాయుడుల బజారు నుండి చెరువు కట్ట వరకు కొత్త బ్రిడ్జి గణపవరం చెరువును మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి కృషి చేస్తానని సొసైటీ ఆఫీసు నుంచి సాకలి బజారు మీదుగా కూచిపూడి వరకు రోడ్డు



నిర్మాణం, గ్రామంలో నెలకొని ఉన్న కాల్వకట్ల పునర్ధరణ నీటిపారుదల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము తరుణ్ కుమార్ రెడ్డి, శాంకోరి గురవయ్య, గాయం కరుణాకర్ రెడ్డి, పోశం కృష్ణయ్య ,మంచూరి చెన్నారెడ్డి, అమరబోయిన లక్ష్మయ్య, గణమూర్తి జానీ పాషా శ్రీనివాసచారి ముసిని శ్రీనివాస్ పిడమర్తి కాంతారావు పెదమర్తి అబ్రహం, బండి మధు, పిడమర్తిరాంబాబు, చిన్న కోటయ్య పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో భారీగా పెరిగిన కూరగాయల ధరలు కొనడానికి భయపడుతున్న రోజువారి కూలీలు ఉద్యోగులు

సంగారెడ్డి డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లాలో తెలుగు రాష్ట్రాల్లో భారీగా పెరిగిన కూరగాయల ధరలు. కొనబోతే కొరివి, అన్నట్టుగా సామెతలకు తగ్గట్టుగా కూరగాయ ధరలు కూడా భారీగా పెరిగాయి సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. రిటైల్ మార్కెట్లు. వారాంతపు సంతలో ఏ కూరగాయ అయినా కేజీ రూ. 80 రూపాయల నుండి 120 రూపాయల వరకు పలుకుతుంది .తోటకూర కిలో రూ. 90 వరకు అమ్ముతున్నారు పాలకూర రేటు రూ. 160 కి చేరింది, ఇక వీర బెండ, కాకర, క్యాప్సికం, చిక్కుడు, వంకాయ, ఆలు, బీన్స్ వంటి కూరగాయలతో పోటీపడి కొనాలంటే సామాన్యుల ఆగలేక పోతుంది. ధరలు ఇలాగే ఉంటే సామాన్యులకు భారంగా మారుతుంది. వీటన్నింటికి కారణం. తెలంగాణలో వర్షాలు ఎక్కువ పడడం మూలంగా పంటలు దిగిబడి తగ్గింది కాబట్టి ఇలాంటి అప్పుడు రైతులు కూడా ఎక్కువ అమ్మే అవకాశం ఉంటుంది. అందులో దళారీలు మధ్య వార్తలు దోచుకునే పరిస్థితి ఉంటుంది కాబట్టి. కూరగాయల ధరల పరిస్థితి ఈ విధంగా ఉంటుంది కాబట్టి చెప్పుకోవడానికి సిగ్గుచేటుగా ఉన్నా ప్రభుత్వాలు చేస్తున్నటువంటి పనితనం మధ్యతరగతి కుటుంబాలపై భారం పడుతుంది. ఈ ప్రభుత్వం ఏం చేసినా చిన్న మధ్య తరగతి కుటుంబాలపై భారం పడకుండా ఉండాలని అలాంటప్పుడే రాజ్యాంగబద్ధమైన పరిపాలన అవుతుందని ప్రజలు నమ్ముతున్నారు..

# హుజురాబాద్ ఎంఈఓ పై కమిషనర్ , డైరెక్టర్ కు ఫిర్యాదు

- అధికారం అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా ప్రవర్తిస్తున్న హుజురాబాద్ ఎంఈఓ.
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న జిల్లా విద్యాధికారి.
- చర్యలు తీసుకునేంత వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదు.
- చదువు చెప్పకుండా జీతాలు పొందడం ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించినట్టే.
- చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా.
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్.




హుజురాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)

హుజూరాబాద్ మండల విద్యాధికారి పై కమిషనర్ మరియు సంచాలకులు పాఠశాల విద్య తెలంగాణ గారికి ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా విద్యాశాఖ ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సదరు మండల విద్యాధికారి మరియు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు అధికార దుర్వినియోగం జరిగింది మండల విద్యాధికారి తన అధికార దుర్వినియోగం చేశాడు విద్యార్థులకు పాఠాలు బోధించవలసిన ఉపాధ్యాయుడిని గడిచిన రెండు సంవత్సరాలుగా తన కార్యాలయ పనుల కోసం వినియోగించుకోవడం తప్పు అని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పాఠశాల కమిషనర్ అండ్ డైరెక్టర్ ను సంప్రదించి వారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఎట్టి పరిస్థితుల్లో తప్పు చేసిన మండల విద్యాధికారి ని మరియు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడిని చట్టపరంగా చర్యలు తీసుకునేంత వరకు వదిలే ప్రసక్తే లేదని తెలిపారు ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఈ విషయమై ఎంత దూరమైనా వెళ్తాను అని అధికారులు స్పందించకపోతే న్యాయస్థానాన్ని లోకాయుక్తను ఆశ్రయిస్తానని తెలిపారు.

# ఆత్మకూరులో విజయవంతమైన మేఘ రక్తదాన శిబిరం

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 5

ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలోని .ఎం వి రామన్ హై స్కూల్ లో గురువారం నిర్వహించిన. మేఘ రక్తదాన శిబిరం విజయవంతమైనట్లు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ నటరాజ్ విలేకరులకు తెలిపారు. ఎం.వి.రామన్ పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మేఘ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందం గా యువతి యువకులు పాల్గొన్నారు అని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 150 మంది మహిళలు యువకులు రక్తదాతలుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. శ్రీధర్ గౌడ్ జన్మదిన పురస్కరించుకొని ఆత్మకూర్ అమరచింత చిన్నచింత కుంట నర్వ మదనాపురం కొత్తకోట గద్వాల



మండలాల మాజీప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభిమానులు శ్రీధర్ గౌడ్కు శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా . శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జన్మదినాన్ని పురస్కరించుకొని రక్త దాన శిబిరంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని తమపై అభిమానంతో స్వచ్ఛందంగా యువకులు మహిళలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనడం అభినందనీయమన్నారు రక్తదాన శిబిరంలో పాల్గొన్న . ప్రతి ఒక్కరికి శ్రీధర్ గౌడ్ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం.వి.రామన్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆనీసి శ్రీధర్ గౌడ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్నగర్ చైర్మన్ నటరాజ్ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ కలంపాష పాఠశాల ఉపాధ్యాయ బృందం మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పట్టణ ప్రముఖులు అయ్యప్ప స్వామి భక్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి మాయ మాటలు నీటి మూటలు

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి
- హామీలు గుప్పించుడు తప్ప కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు
- రెండేళ్ల కాంగ్రెస్ సర్కార్ పాలనలో అభివృద్ధి కుంటుపడింది
- బిజెపి బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించండి
- మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు





కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( డిసెంబర్ 5)

కాంగ్రెస్ ప్రజా పాలన పేరిట ఉత్సవాలు నిర్వహించడానికి సిగ్గుండాలని , రెండేళ్లలో హామీలు ఇవ్వడమే తప్ప రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానివి మాయ మాటలు, వాగ్దానాలన్నీ నీటి మూటలేననిబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం రోజున కమలాపూర్ బిజెపి నేతలతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడానికి కార్యచరణతో ముందు కొనసాగుతున్నట్టు చెప్పారు.

రెండేళ్లలో హామీలు గుప్పించడమే తప్ప కాంగ్రెస్ ఉద్ధరించింది ఏమీ లేదనే విషయాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రెండేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజల కు వివరించాలన్నారు మాయ మాటలు, నీటి మూటల తో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. గ్రామపంచాయతీలు మొదలుకొని రాష్ట్రంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమే పెద్ద ఎత్తున నిధులు ఇస్తుందని తెలిపారు. సొమ్ము కేంద్రానిది అయితే రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుందని, తామే ఉద్ధరిస్తున్నట్టు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలను నెరవేర్చడంలో, ఆరుగ్యారంటీలను అమలు చేయడం లో ఘోరంగా విఫలమైందన్నారు కాంగ్రెస్ మాయ మాటలకు, మోసపూరిత హామీలకు కాలం చెల్లిందని , ప్రజలు కాంగ్రెస్ను విశ్వసించే పరిస్థితి లేదన్నారు. జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టిబడి పనిచేస్తుందన్నారు ప్రధానంగా గ్రామాల్లో జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుందన్నారు. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేసి, గ్రామ రూపురేఖలను మార్చే బాధ్యత తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ జిల్లా నాయకులు ఆకుల రాజేందర్ బీజేపీ మాజీ జెడ్పీటీసీ వలిగే సాంబరావు బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు జెట్టి సారంగపాణి, పబ్బు శోభారాణి, చీరాల లక్ష్మీ, జేరిపోతుల రాజేందర్,సముద్రాల మొగిలి, పిశాల రవి, బండి కోటేశ్వర్, గుర్రం సురేష్, తూర్పట్ రాజు, విజయ్ చీరాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్ (డి.డి) యన్.విజయలక్ష్మీ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 05:

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఏనుకూరు మండలం లోని మూల పోచారం పాఠశాలను ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి డిప్యూటీ డైరెక్టర్ (డి.డి) యన్.విజయలక్ష్మీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజనాలను పరిశీలించి,మెను అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను,స్టోర్ రూమ్లో నిల్వచేసిన నిత్యవసర సరుకులను,స్టాక్ రికార్డులను, పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉద్దీపకము అమలు తీరుతెన్నులను,మూడో తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థుల ఉద్దీపకము సామర్థ్యాలను, తొమ్మిది,పదవ తరగతుల విద్యార్థుల తరగతి వారి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి గిరిజన విద్యాభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని,పదవ తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని, నూరు శాతం ఫలితాల సాధన కోసం యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని కోరారు.వారి వెంట ఆఫీసు సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, జూనియర్ అసిస్టెంట్స్ నరసింహారావు, శ్రీనివాసరావు పాల్లొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు,



డిప్యూటీ వార్డెన్ బి.రవి, సీనియర్ ఉపాధ్యాయులు డియస్.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బి.శోభన్, బి.రవి, కె.శ్యామల, వి.రమేష్, ఏ.సుస్మిత, ఎం. చందర్రావు, జె.నాగేశ్వర రావు,పి. శ్రీనివాసరావు,డి.ఉషశ్రీ , టి.హర్యానాయక్ ఏ.యన్.యం.సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నాపూర్ సర్పంచ్ ఏకగ్రీవం

- ఏకగ్రీవమైన అభ్యర్థిని కలిసిన తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 5

జగిత్యాల రూరల్ మండలం కన్నపూర్ గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవంగా కావడంతో కన్నాపూర్ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అయిన పుట్టపర్తిని సతీష్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కన్నాపూర్ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క ఇంటికి అందే విధంగా కృషి చేస్తానని, ఎవరికి ఏ ఆపద ఉన్న ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సతీష్ కు, ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులకు,తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో పురాణం సురేష్, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నాపూర్ యువ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బర్దిపూర్ అప్పగారి జీవిత చరిత్ర తెరకెక్కిస్తున్న మూవీ యాక్టర్ రియల్ స్టార్ ఆజాద్




జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 5(తెలంగాణ పత్రిక)

తెలుగు తమిళ భోజ్పురి కన్నడ మలయాళం భాషలలో విలన్ గా సినిమా హీరోగా అనేక పాత్రలలో నటించారు మరియు సామాజిక సేవ ఆజాద్ ఫౌండేషన్ సీఈఓగా సమాజ సేవ చేస్తున్న మంచి మనిషి మరియు గొప్ప యాక్టర్గా సినిమాలు చేస్తున్నారు బర్దిపురం అప్పగారి జీవ సమాధిగా తెరకెక్కిస్తున్న జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు బర్దిపురం అప్పగారి పాత్రలో నటించబోతున్న సినిమా యాక్టర్ రియల్ స్టార్ ఆజాద్గారు బర్దిపురం ఆలయాన్ని సందర్శించడం జరిగింది ఈరోజు పెద్ద అప్ప గారితో తోటి చిత్ర బృందంతో ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే 30ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ రాజ్ కూడా జహీరాబాద్ జరసంఘం మండల్ బర్దిపూర్ అప్పగారి ఆలయంలో సినిమా తెరకెక్కిస్తున్న సందర్భంగా సినిమాకు సంబంధించిన మొదటి పూజా కార్యక్రమం ఈరోజు పౌర్ణమి సందర్భంగా సినిమా షూటింగ్ ప్రారంభం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోండి గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 05,తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామపంచాయతీలో శుక్రవారం నాడు ఎమ్మెల్యే గడ్డం శేఖర్ యాదవ్ కు మద్దతుగా ప్రకాష్ గౌడ్ ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామంలో పర్యటించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గడ్డం శేఖర్ యాదవ్ ని గెలిపించాలని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలోని పుట్టి పెరిగిన గడ్డం శేఖర్ యాదవ్ గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేస్తాడని గతంలో ఉపసర్పంచ్ గ్రామానికి సేవాలాందించడని, శేఖర్ యాదవ్ ని గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతాడని గ్రామస్థులకు తెలిపాడు. నియోజక వర్గ శాసన సభ్యుడిగా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. సందర్భంగా నర్కూడ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ మీ మధ్య పుట్టాను మీ మధ్య పెరిగాను మీలో ఒకని కలిసి ఉన్న మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి ఓటు వేసి గెలిపించుకొని మీ సమస్యలు నా సమస్యలుగా బావించి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని ప్రజలకు తెలిపాడు. శంషాబాద్ మండలంలోనే నర్కుడ గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, ఆర్ గణేష్ గుప్తా, కేచంద్రారెడ్డి, శంషాబాద్ మాజీ కౌన్సిలర్ జాంగిర్ భాయ్, చందనవెల్లి శ్రీనివాస్, శేఖర్ యాదవ్ డి జె మహేష్, సంపత్, పాండు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


## రాపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా నామినేషన్.. దాకలు చేసిన అభ్యర్థి

**- బుర్ర సుధారాణి బిభూమయ్య గౌడ్**



గొల్లపల్లి డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)

రాపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళ సభ్యులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు ఆమె మాట్లాడుతూ. అనంతరం అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని రాపల్లి గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అనేక పథకాల వల్ల చాలామంది లబ్ధి పొందారు అని ఈ స్థానిక సంస్థల ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ తరపునుంచి గ్రామ పంచాయతీ కి గ్రామ ప్రజలతో సహకారంతో మరెన్నో సేవలు చేసే అవకాశం కల్పిస్తానని, రాపల్లి గ్రామ ప్రజానీకానికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొక్కుల జలంధర్, గంద్ర రామారావు, నక్క గంగరాజం , కోల శ్రీనివాస్ గౌడ్, మరంపెల్లి అర్జున్,మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ గ్రామంలో ఉంగరం గుర్తుకు ఊపందుకున్న ప్రచారం



(సదాశివపేట డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం వేగం అందుకుంది. పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అలవేణి సింగూరి సత్యనారాయణ గ్రామంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తల తో కలిసి ఇంటింటికీ తిరిగి మద్దతు కోరారు. ప్రచారంలో భాగంగా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ మాట్లాడు తూ, మండల పరిధిలో పెద్ద గ్రామమైన ఆరూర్ వైపు అందరి చూపు ఉందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగని, నిజాయితీ గా పని చేసే వ్యక్తులను ప్రజలు గుర్తించి గెలిపిస్తారని అన్నారు. గ్రామం లోని యువత, మహిళలు, వృద్ధులు ఉంగరం గుర్తు గల అభ్యర్థి అలవేణి సింధూరి సత్యనారాయణకు మద్దతుగా నిలుస్తారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమరచింతలో జెమీయా మసీదులో నూతనంగా ఎన్నికలు

డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక



అమరచింత పట్టణంలో జమియా మరియు రెహ్మానియా మస్జిద్ అధ్యక్షులుగా ఆరిఫ్ గారిని పట్టణ ప్రజలు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల అభిమానం, నమ్మకం స్పష్టంగా కనిపించింది. ఆరిఫ్ గారు ఎల్లప్పుడూ ప్రజల సమస్యలు వినే స్వభావం, అందరికీ సమానంగా సహాయం చేసే మనసు కలిగిన వ్యక్తి. పట్టణ అభివృద్ధికి, శాంతి–ఐక్యతకు కట్టుబడిన సదర్‌గా ఆయన సేవలు అందిస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కొత్త బాధ్యతలో ఆయన విజయవంతం కావాలని అమరచింత ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా అల్తాఫ్ బైగ్, అబ్దుల్ రహీమ్, రాజమోహమ్మద్ అలీ షైక్, మైనుద్దీన్, కరీం మేస్త్రి, ఖాయుమ్, మొహమ్మద్ చావుష్, ఖాజా మైనుద్దీన్, దుబాయ్ మైనుద్దీన్, హఫీజ్, ఖదీర్, షాంశీర్, కలాం డాక్టర్ షేమి, ఆలీ సాబ్, షాకీర్, ఇర్ఫాన్, అన్వర్ బైగ్, గౌస్, ఇమ్రాన్, సర్దార్ బైగ్, దస్తగిర్, హనీఫ్( ముక్రమ్ ), డీజే మహిమద్, అయ్యుబ్, అల్తాఫ్, సయ్యద్, తాంజిత్, ఫయాజ్, రసూల్, తాఖి ఇంకా పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## చిప్పరాళ్ల బండ తండా లో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిక



దేవరుప్పుల, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలంలోని చిప్పరాళ్ల బండ తండాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ పార్టీ అధ్యక్షులు జరుపుల బాలు, మాజీ సర్పంచ్ భూక్యా శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుందర్ రాంరెడ్డి పార్టీ లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సతెమ్మ -నరసింహ, భూక్యా కిషన్, భూక్యా హరియా, భూక్యా శ్రీను, భూక్యా జగన్ లు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు మల్లేశం, ఇంచార్జి దుబ్బాక రత్నాకర్ రెడ్డి, జెరిపోతుల సాయిలు, జరుపుల సురేష్, జరుపుల దేవా, భూక్యా తుల్జా, దాసర్ల ప్రదీప్, దాసర్ల భాస్కర్, భూక్యా శంకర్, దారావత్ రవి, నందు, దారవత్ మల్లు, దుక్కిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ రెండవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను నిర్వహించారు

రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 05,(తెలంగాణ పత్రిక)





ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో పూర్తి చేశారు. శుక్రవారం జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ రెండవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే 4458 ప్రిసైడింగ్, అధికారులను, ఇతర అధికారులతో కూడిన బృందాలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే మొదటి విడత శిక్షణను ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణ పై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. రెండవ విడత మండలాలలో పోలింగ్ సిబ్బందికి తేదీ: 9-12-2025న వారికి కేటాయించిన మండల కేంద్రాలలో రెండవ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ర్యాండమైజెషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ డీపిఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది..

## కాంట్రాక్టర్లు జీతాలు ఇవ్వకపోవడం ఖండన ఈఎస్ఐ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద సిఐటియు నిరసన

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక





రామచంద్రపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద బయటాయింపు, నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ కార్మికుల కష్టార్జిత డబ్బులతో కోట్ల రూపాయలు జమ చేసుకుంటున్న ఈఎస్ఐ కార్పొరేషన్, ప్రభుత్వం ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం అత్యంత అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు, ఈఎస్ఐ అధికారులు కుమ్మక్కై కార్మికుల హక్కులు హరించుతున్నారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి వీరి నిర్లక్ష్యాన్ని చూపుతోందని పేర్కొన్నారు. కుటుంబాలను కష్టాల్లో ఉంచి నెలలకొద్దీ జీతాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని నర్సింహా రెడ్డి మండిపడ్డారు. కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ సహా అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, సంతోష్, పోచమ్మ, దశరథతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# పట్టా భూమి ప్రభుత్వ భూమిగా తప్పుగా నమోదు

**- నెలల తరబడి పెండింగ్‌లో ఫైల్, రైతు అవస్థలు**

ఇల్లంతకుంట డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన బందారి శ్రీనివాస్ మాట్లాడుతూ, తమకు చెందిన పట్టాభూమి ఆన్‌లైన్ భూరికార్డుల్లో ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నట్లు గుర్తించడంతో తీవ్రంగా ఆశ్చర్యానికి గురయ్యామని తెలిపారు. వెంటనే ఈ విషయమై ఎమ్మార్వో కార్యాలయాన్ని సంప్రదించగా, భూభారతి లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారని, సూచన మేరకు తాము దరఖాస్తు సమర్పించినట్లు చెప్పారు. అనంతరం ఆర్ఐ ఫీల్డ్ ఎంక్వయిరీ నిర్వహించి, పాత పహాణీలు, ఇతర సంబంధిత రికార్డులను సేకరించి పూర్తి నివేదికతో ఫైల్‌ను ఆర్డీవో కార్యాలయానికి పంపించినట్లు వివరించారు. తమ వంతుగా చేయ వలసిన ప్రక్రియ అంతా పూర్తిచేశామని, అధికారుల కు అవసరమైన అన్ని పత్రాలు సమర్పించినట్లు తెలిపారు.కాని ఫైల్ పంపి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి పరిష్కారం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్డీవో కార్యాలయానికి స్వయంగా వెళ్లగా, ఆర్డీవో “సెక్షన్ అధికారిని కలవండి” అని చెప్పారని, అక్కడికి వెళ్లి ఫైల్ విషయమై అడగగా వచ్చిందని చెప్పి, ఎమ్మార్వో కొన్ని సంతకాలు చేయలేదని తిరిగి తీసుకెళ్లి సంతకాలు చేయించుకోవాలని సూచించారని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి అవసరమైన సంతకాలు చేయించుకుని, మళ్లీ ఆర్డీవో కార్యాలయంలోని సెక్షన్‌కు ఫైల్ సమర్పించినట్లు తెలిపారు. అయితే నెల రోజుల తర్వాత మళ్లీ వెళ్లి విచారించగా, “చాలా ఫైళ్లు ఉన్నాయి రేపు కలెక్టర్‌కు ఫార్వర్డ్ చేస్తాం” అని చెప్పినా,ఇప్పటివరకు ఫైల్‌ను కలెక్టర్ కార్యాలయానికి పంపిన ఆనవాళ్లు కూడా కనిపించడం లేదని వాపోయారు.ఈ ఆలస్యం వల్ల భూమిని అమ్మలేక, కొనుగోలు–అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు, అప్పుల అవసరాలకు కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని శ్రీనివాస్ తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో పనులు పూర్తిగా నత్తనడక సాగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయం పై సంబంధిత అధికారులు, ముఖ్యంగా ఆర్డీవో వెంటనే స్పందించి, భూరికార్డులను సరిచేసి తమ పట్టా భూమిని మళ్లీ సరైన విధంగా నమోదు చేసి న్యాయం చేయాలని శ్రీనివాస్ కోరుతున్నారు.

## గీతంలో అంతర్జాతీయ సదస్సు జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన పై చర్చ

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక

భారతదేశంలోని ప్రయోగశాల జంతు శాస్త్రవేత్తల సంఘం (ఎల్ఏఎస్ఏ) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'జంతు అధ్యయనాల నుంచి ఔషధ ఆవిష్కరణ, అనువాద పరిశోధన' పేరిట అంతర్జాతీయ సదస్సును ఈనెల 19-20 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ 13వ అంతర్జాతీయ క్లినికల్ సదస్సుకు ముందురోజు, డిసెంబర్ 18న ఒక కార్యశాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహక కార్యదర్శులు డాక్టర్ జి. సుహాసిన్, డాక్టర్ ఎం.జె. మహేష్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యశాలలో, క్లినికల్ పరిశోధన నాణ్యతను పెంపొందించడానికి, శాస్త్రీయ అధ్యయనాలలో ప్రయోగశాల జంతువుల నైతిక, మానవీయ, బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఎల్ఏఎస్ఏ సభ్యులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, క్లినికల్, అనువాద పరిశోధనలలో నిమగ్నమైన పరిశోధకులకు శక్తివంతమైన వేదికను అందించడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో వినూత్న పద్ధతుల మార్పిడిని సులభతరం చేయడంతో పాటు ఇటీవలి శాస్త్రీయ పురోగతులను వెల్లడిస్తుందన్నారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే కీలకమైన అంశాలను అందిస్తుందని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సు విద్యా సంస్థలు, పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, నియంత్రణ సంస్థల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, ప్రోత్సహించడమే గాక, వారి మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిపుణులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నాయకులు అందించే కీలక ఉపన్యాసాలు, సాంకేతిక ప్రదర్శనలు, ముఖాముఖి చర్చలు, పోస్టర్ ప్రదర్శన ఉంటాయని తెలియజేశారు. ముందుగా నిర్వహించే కార్యశాల, ప్రధాన సమావేశం రెండింటిలో పాల్గొనడానికి తమ పేర్లు నమోదు చేసుకునే ప్రతినిధులకు ఒకే రిజిస్ట్రేషన్ కిట్ లభిస్తుందన్నారు. ముందుగా వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం కింద పరిమిత సంఖ్యలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో మౌఖిక ప్రదర్శనలకు ఆరు, పోస్టర్ ప్రదర్శనకు 12అవార్డులను ఇచ్చి సత్కరిస్తామన్నారు. మరిన్ని వివరాలు, పేర్ల నమోదు కోసం www.lasacon 2025 vizag.com, or www.lasaindia.com వెబ్ సైట్లను సందర్శించాలని సూచించారు.

# పురుషుల వ్యాసెక్టమీ పై ఉన్న అపోహలు తొలగుతున్నాయి

**- పటాన్‌చేరు ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించిన వ్యాసెక్టమీ క్యాంప్**

**- గుమ్మడిదల మండలం నుండి 6 మందికి ఆపరేషన్**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక



కుటుంబ నియంత్రణలో భాగంగా పురుషుల వ్యాసెక్టమీ ఆపరేషన్‌ను ప్రోత్సహించేందుకు పటాన్‌చేరు ఏరియా హాస్పిటల్‌లో నిర్వహించిన ప్రత్యేక వ్యాసెక్టమీ క్యాంప్‌కి మంచి స్పందన లభించింది. గుమ్మడిదల మండలం నుంచి మొత్తం 6 మంది పురుషులు ముందుకు వచ్చి వ్యాసెక్టమీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. వ్యాసెక్టమీ ప్రక్రియపై ఉన్న అపోహలు, భయాలను అధిగమిస్తూ పురుషులు ముందుకు రావడం ప్రశంసనీయమని వైద్యులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో కట్లు, కుట్లు అవసరం లేకుండా, చాలా సులభంగా పూర్తవుతుందని, శస్త్రచికిత్స అనంతరం వెంటనే ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకోవచ్చని తెలిపారు. మరుసటి రోజు నుంచే సాధారణ పనులు చేసుకునే వీలుంటుంది అని వైద్యులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో పిల్లలు కావాలనుకుంటే, తిరిగి కనివ్వడం కూడా సాధ్యమని తెలిపారు. మహిళలపై పడుతున్న శారీరక, మానసిక భారం తగ్గించాలంటే పురుషులు వ్యాసెక్టమీ చేయించుకోవడం మంచిదని డాక్టర్ మాధుకర్, PHC గుమ్మడిదల పేర్కొన్నారు. క్యాంప్ విజయవంతం కావడానికి సహకరించిన మండల స్థాయి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు డాక్టర్ మాధుకర్ ధన్యవాదాలు తెలిపారు.

# కమలాపూర్‌లో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

- వెంగళ విజయన్న వెనుకనే మేముంటాం అంటున్న గ్రామ ప్రజలు
- ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( డిసెంబర్ 5)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వెంగళ విజయ్ స్థానిక పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెంగళ విజయ్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేస్తానని ప్రజలకు అనుకూలంగా సర్పంచ్ బాధ్యతను వహిస్తానని ప్రజలు తమ అమూల్యమైన ఓటును తమ గుర్తుకు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందుపట్ల నరసింహారెడ్డి పెరుమాండ్ల పరుశరాములు వైనాల సాంబయ్య చేరాల రోహిత్ మార్కెట్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ వైనాల





వంశీ వెంగళ సహదేవ్ దుబాయ్ శీను తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతల అక్రమ నిర్భంధాలు హౌస్ అరెస్ట్ లపై జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్ ఆగ్రహం

- కనీసం బయటికి వెళ్ళే హక్కు కూడా లేదా ?
ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ రోజులను గుర్తు తెస్తున్నారు
- బీజేపీ నేతలంటే ముఖ్యమంత్రి వెన్నులో ఎందుకంత వణుకు?
- కాంగ్రెస్ మంత్రుల కనుసన్నల్లో సాగుతున్న ఈ అక్రమ విధానాలను తెలంగాణ సమాజం గమనిస్తోంది
- అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ కు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని బాల్నే జగన్ హెచ్చరించారు

నర్సంపేట డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నర్సంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సభకి విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా బీజేపీ నేతలను పోలీసులు ఎక్కడిక్కడ హౌస్ అరెస్ట్ లు, గృహ నిర్బంధాలు, రాత్రి ఒంటి గంట నుంచి అరెస్ట్ చేయటంపై బీజేపీ జిల్లా




ప్రచార కార్యదర్శి జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు. బీజేపీ నేతలంటే సర్కారుకు ఎందుకింత భయమో చెప్పాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బీజేపీ నాయకులను గృహనిర్బంధం



చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని... బీజేపీ నేతలపై ప్రభుత్వం జులుం చేయటాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని... సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులను జిల్లా ప్రచార కార్యదర్శి జగన్ ఖండించారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుండి ట్రోఫీని అందుకున్న శ్రీనేష్ కుమార్ నోరి

రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలోని అన్ని పది (10) ప్రాంతీయ సైనిక్ సంక్షేమ కార్యాలయాలలో మాజీ సైనికులు, వారి కుటుంబాలు మరియు ఎన్ సీ సీ క్యాడెట్ల సహాయంతో సాయుధ దళాల పతాక దినోత్సవం 2025ని జరుపుకున్నారు. మాజీ సైనికులు మరియు వారి కుటుంబాలకు పునరావాసం మరియు కొన్ని బెనిఫిట్స్ కల్పించేందుకు 1949 సంవత్సరంలో సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ స్థాపించబడింది. గౌరవనీయులైన గవర్నర్ మరియు సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ యొక్క చైర్మన్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ సాయుధ దళాల పతాక దినోత్సవం స్టిక్కర్‌ను ఉంచడం ద్వారా సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ప్రారంభించారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి రాష్ట్రం లోనే అత్యధిక విరాళాలు సేకరించినందుకు గౌరవనీయులైన గవర్నర్ శ్రీనేష్ కుమార్ నోరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, రంగారెడ్డి జిల్ల కు కలనల్ రమేష్ కుమార్ సమక్షంలో ట్రోఫీని అందించారు. ముఖ్య మంత్రి ఎ రేవంత్ రెడ్డి, గారికి కల్నల్ రమేష్ కుమార్



డైరెక్టర్ మరియు శ్రీనేష్ కుమార్ నోరి, ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి రంగారెడ్డి జిల్లా తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ స్టిక్కర్‌ను అందించారు మరియు సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి గౌరవ ముఖ్యమంత్రి రూ. 1 లక్ష విరాళం అందించారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఉదారంగా స్వచ్ఛందంగా విరాళాలు అందించిన గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, క్లాస్ 4, ఉద్యోగులు, సెక్రటేరియట్



ఉద్యోగులు, డ్రైవర్లు, లెక్చరర్లు, ఉపాధ్యాయులు మరియు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులందరికీ సైనిక సంక్షేమ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది ఎన్ సీ సీ క్యాడెట్లకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నరోత్తమ్ రెడ్డి, అస్లాం, సరస్వతి, అనురాధ, కిషన్ మొదలైన వారు పాల్గొన్నారు. మీ : శ్రీనేష్ కుమార్ నోరి ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, రంగారెడ్డి జిల్లా..

# మలిదశ తెలంగాణ ఉద్యమ నేత అరెల్లి రమేష్ గౌడ్

- వేములపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికల బరిలోకి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (డిసెంబర్, 5)

మలిదశ తెలంగాణ ఉద్యమ నేత..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా జరిగిన ఉద్యమం లో భాగంగా జైలు పాలైన..పోరాట శిఖరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని వేములపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి అరెల్లి రమేష్ గౌడ్ బరిలో నిలిచారు. సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించిన కేసీఆర్..2001లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీని స్థాపించడంతో..ఆ పార్టీలో చేరిన రమేష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడు. మొగుళ్ళపల్లి మండలంలో సమాజాన్నంతా ఏకం చేసి..పార్టీలకతీతంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేలా విశేష కృషి చేశాడు. విద్యావంతుడైన రమేష్ గౌడ్ తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ..మండలంలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర ఎనలేనిది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆయనను అణిచివేసేందుకు ఆంధ్ర పాలకులు కక్ష్య గట్టి రమేష్ గౌడ్ ను జైలు పాలు చేసిన సందర్భం కూడా సమాజం గుర్తుంచుకుంది. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో వేములపల్లి గ్రామాన్ని బీసీ జనరల్ కు కేటాయించడంతో విద్యావంతుడైన రమేష్ గౌడ్ సర్పంచ్ గా గెలిస్తేనే ఊరి భవిష్యత్ మారు తుందని భావించిన ప్రజ లు, సర్పంచ్‌గా నిల బడాలని ఆయనపై ఒత్తిడి



పెంచారు. దీంతో ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్న రమేష్ గౌడ్ వేములపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. గ్రామ ప్రజలంతా ఆయనకు బ్రహ్మరథం పడుతూ గెలిపిస్తామని మాట ఇస్తున్నారు.

# సైద్ పూర్ ఉప సర్పంచ్ గా రాకేష్ రాథోడ్ ఏకగ్రీవం ఎన్నిక

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 5.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన మొదటి విడత జిపి ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సైదుపూర్ గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్. రాకేష్ రాథోడ్ ను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి షేక్ అలీమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన నియామక పత్రాన్ని అందించారు 8 వార్డులకు నామినేషన్ వేసిన సభ్యులు విత్ డ్రా చేసుకోగా ఒక్కొక్కలే పోటీ లేకుండా ఉండడంతో ఈ సందర్భంగా 8 మంది వార్డు సభ్యులు కలిసి నినావత్ రాకేష్ రాథోడ్ ను గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.



# అన్నదాన సత్రం విస్తరణకు శంకుస్థాపన చేసిన చైర్మన్ సుధాకర్ యాదవ్



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక

బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థాన ప్రాంగణంలో అన్నదాన సత్రం విస్తరణ కార్యక్రమానికి శంకుస్థాపన జరిగింది. దేవస్థాన చైర్మన్ సుధాకర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, దాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, అన్నదాన సత్రం విస్తరణ పనులకు మొత్తం రూ.3 లక్షల వ్యయం అవుతుందని తెలిపారు. దీనిలో భాగంగా తిరుమల హాస్పిటల్ ఎండీ తిరుపతి రావు రూ.1,50,000 విరాళంగా అందించారని పేర్కొన్నారు. మిగిలిన మొత్తాన్ని వివిధ భక్తులు, దాతల సహకారంతో సమకూర్చి పనులు చేపట్టుతున్నామని చెప్పారు. దేవస్థానాన్ని అభివృద్ధి పరచడం, భక్తులకు మరింత మెరుగైన సదుపాయాలు అందించడమే తమ ధ్యేయమని సుధాకర్ యాదవ్ అన్నారు. అన్నదాన సత్ర విస్తరణ పూర్తి అయితే గుట్టకు వచ్చే భక్తులకు మరింత సౌకర్యంగా సేవలు అందించగలమని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవదాయ శాఖ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# అమరజీవి వి ఎన్ ఆశయాలను సాధించాలి

- వర్ధంతి సభలో డబ్బికార్ మల్లేష్



మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 5:(తెలంగాణ పత్రిక):-

అమరజీవి కామ్రేడ్ మల్లు వెంకట నరసింహా రెడ్డి ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వి ఎన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎర్రజెండా ఉద్యమ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. పార్టీ నిర్మాణం కోసం నిరంతరం పాటు పడ్డారని, కార్యకర్తలు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. భూసౌమ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద ప్రజల కోసం పని చేశారన్నారు. ఆయన ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, రైతు సంఘం జిల్లా నాయకులు పగిడోజు రామ్మూర్తి, రామచంద్ర, కోడిరెక్క మల్లయ్య, కోటిరెడ్డి, లక్ష్మీనారాయణ, అరుణ, కౌసల్య, బిఎం నాయుడు, మంద రాజు, రామారావు,చారి,కృష్ణయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు నిజామాబాద్ క్రీడాకారులు




విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 5, తెలంగాణ పత్రిక

రాష్ట్రస్థాయి సీనియర్ గర్ల్స్ కాంపౌండ్ రికౌ ఇండియా రౌండ్ విలువిద్య పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా విలువిద్య కార్యదర్శి గంగరాజు తెలిపారు. నిజామాబాద్ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగారంలోని ఖేలో ఇండియా ఆర్చరీ ట్రైనింగ్ సెంటర్ రాజారం స్టేడియంలో నిర్వహించిన ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు హైదరాబాద్ లో కొల్లూరులో ఈనెల 7న జరిగే రాష్ట్రస్థాయి మద్దుల మురళి, నినావత్ రవీందర్, ప్రతాప్, దాసులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు కార్మికులు ఉద్యమాలు చేయాలి

– బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో మల్లు గౌతమ్ రెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి డిసెంబర్ 5:(తెలంగాణ పత్రిక):–

హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమాలు చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయం లో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాల రాసేందుకు కొత్త చట్టాలను తీసుకువచ్చిందని విమర్శించారు. కార్మికుల సంక్షేమం కోసం ఉన్న అనేక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడెలను తీసుకురావడం వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్మికులుకు అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించే తత్వం లేకుండా పోతుందని కనీసం సంఘాలు ఏర్పాటు చేసుకునే అర్హత కూడా ఉండకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త చట్టాల రద్దు కోసం కార్మికులు బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి ఉద్యమాలు నిర్వహించి కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పి కొట్టాలని కోరారు. అనంతరం యూనియన్ నూతన అధ్యక్షుడుగా షేక్ పాషాను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు నాయకులు బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, అరుణ, బి ఎం నాయుడు, మంద రాజు, నశీర్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో సొమ్మసిలి పడిపోయిన అటెండర్



వెల్దుర్తిమండల ప్రతినిధి ,డిసెంబర్,05 (తెలంగాణ పత్రిక):

స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో ఉన్న అటెండర్ డేవిడ్ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సోమ్మసిల్లి పడిపోయాడు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న డేవిడ్ స్పృహ కోల్పోయి పడిపోవడంతో అక్కడే విధుల్లో ఉన్న సిబ్బంది అతని వద్దకు వెళ్లి తాత్కాలిక చికిత్స చేశారు వెంటనే మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు ప్రస్తుత అతని ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు తెలిపారు.

## కన్నాపూర్ సర్పంచ్ ఏకగ్రీవం

– ఏకగ్రీవమైన అభ్యర్థిని కలిసిన తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 5

జగిత్యాల రూరల్ మండలం కన్నపూర్ గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవంగా కావడంతో కన్నాపూర్ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి అయిన పుట్టపర్తిని సతీష్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న కన్నాపూర్ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క ఇంటికి అందే విధంగా కృషి చేస్తానని, ఎవరికి ఏ ఆపద ఉన్న ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సతీష్ కు, ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులకు,తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో పురాణం సురేష్, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్, జోగినిపల్లి వినోద్,నర్ర పృథ్వీ,సాయి పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నాపూర్ యువ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన గాంధీ నగర్ ఏకగ్రీవ సర్పంచ్ కేతిరి లక్ష్మారెడ్డి

– లక్ష్మారెడ్డితో పాటుగా గ్రామస్తులను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్
– సర్పంచ్ అభ్యర్థన మేరకు గ్రామాభివృద్ధి కోసం నిధుల మంజూరు కు మంత్రి హామీ

భీమదేవరపల్లి మండల ప్రతినిధి బుర్ర సుధీర్ కుమార్ డిసెంబర్ 05( తెలంగాణ పత్రిక)



భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామ సర్పంచ్ గా కేతిరి లక్ష్మారెడ్డి ఏకగ్రీవం కావడంతో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకరును శుక్రవారం హైదరాబాద్ లో లక్ష్మా రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కేతిరి లక్ష్మారెడ్డిని ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడం పట్ల లక్ష్మారెడ్డి తో పాటు గ్రామస్తులను మంత్రి అభినందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లక్ష్మారెడ్డిని సర్పంచ్ గా ఏకగ్రీవడం చేయడం శుభపరిణామమని... గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని మంత్రి లక్ష్మారెడ్డికి సూచించారు. తనపై నమ్మకంతో గ్రామ ప్రజలు తనను సర్పంచ్ గా ఏకగ్రీవం చేశారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామంలో అభివృద్ధి పనులు చేసేందుకు తనకు ప్రత్యేక నిధులు కావాలని ఏకగ్రీవ సర్పంచి కేతిరి లక్ష్మారెడ్డి మంత్రిని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కేతిరి లక్ష్మారెడ్డి గ్రామస్తుల తరపున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో సిరిసిల్ల పై సుదీర్ఘ చర్చ చేసిన డిసిసి సంగీతం శ్రీనివాస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి



సచివాలయంలో వ్యవసాయ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నేతన్నల స్థితిగతులు, వారి సమస్యలు, ముఖ్యంగా కరెంటు సబ్సిడీపై ఎదురవుతున్న ఇబ్బందులు వంటి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చలు, మంతనాలు జరిగాయి. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాల్సిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రీనివాస్‌కు సూచించారు. అంతేకాక, నేతన్నల సంక్షేమం, సబ్సిడీ, ఇతర అభివృద్ధి చర్యలపై త్వరలో సానుకూల నిర్ణయాలు తీసుకునే దిశగా కార్యాచరణ సాగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## సాయుధ దళాల విరాళా దినోత్సవం సందర్భంగా విరాళాల సేకరణ జిల్లా కలెక్టర్





సంగారెడ్డి డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

దేశ రక్షణ కోసం తమ జీవితాలను సైతం లెక్కచేయకుండా త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గర ఉంచి దేశ సరిహద్దుల్లో భారత దేశ రక్షణ కొరకు భారత ప్రజల సుఖశాంతుల కొరకు అనుక్షణం పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు ఎప్పటికీ మరువలేని అని అందుకే వారి సంక్షేమానికి ప్రతి ఒక్క భారతదేశ పౌరుడు తమవంతుగా సాయం అందిస్తూ వారికి సంఘీభావం తెలుపుట అత్యవసరమని గౌరవ సంగారెడ్డి జిల్లా కలెక్టర్. పి ప్రావీణ్య గారు మరియు శ్రీ చంద్రశేఖర్ అడిషనల్ కలెక్టర్ మరియు, శ్రీమతి మాధురి అడిషనల్ కలెక్టర్ మరియు గౌరవ జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావు గార్ల పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో ఆవరణలో తేదీ 5 12 2025 గురువారం రోజున ఉదయం 11 గంటలకు ప్రతిపాదిక దినోత్సవం ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు తన వంతు విరాళంగా అందజేసి సైనికులకు మాజీ సైనికులకు, మాజీ సైనిక వితంతువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ భద్రతలో భాగంగా శత్రువుల దాడుల్లో అమరులైన తమ ప్రాణాలను సైతం ఖాతరు చేయకుండా భారత దేశ ప్రజలకు రక్షణ కవచంలా అనుక్షణం కాపలా ఉంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సైనిక సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి సత్య శ్రీ మరియు కార్యాలయ సిబ్బంది మరియు ఎన్సిసి విద్యార్థులు పాల్గొని విరాళాలు సేకరించారు మరియు మాజీ సైనిక ఉద్యోగులు శ్రీ కూన వేణు గారు మరియు ఎం లక్ష్మీనారాయణ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు దశరథర్లు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో విజయవంతంగా దిగ్విజయంగా జరిగిన కార్యక్రమం.

## మాదకద్రవ్యల నిర్మూలనకు యువత నడుం బిగించాలి

కామారెడ్డి, డిసెంబర్ 5, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రావ్యాల నిర్మూలన అవగాహన సదస్సు కార్యక్రమం కామారెడ్డి పట్టణం లో గల బ్రిలియంట్ స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి చరణ్ హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతుదేశ భవిష్యత్ కు పునాదిగా నిలవాల్సిన యువత ఆల్కహాల్ %a% మాదక ద్రావ్యాల మత్తులో జీవితాన్ని చిత్తు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గంజాయి, డ్రగ్స్, మద్యపానం వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు. కామారెడ్డి జిల్లాని డ్రగ్ రహిత జిల్లాగా మార్చే సంకల్పంలో యువత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడికి లోనై సినిమాలు, ఇతర ప్రచార మాధ్యమాల ప్రభావంతో డ్రగ్స్‌కు అలవాటు పడటం విచారకరమన్నారు. ఒత్తిడిని జయించేందుకు యోగా, ధ్యానం, క్రీడలపై దృష్టి సారించాలన్నారు. కళాశాలల యాజమాన్యాలు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. మత్తుపదార్థాల బారిన పడిన వారికి భరోసాగా కామారెడ్డి పట్టణం లో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు, వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్యం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మాదకద్రవ్య ముక్త సమాజం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ప్రతినిధులు ,రాజు, నవీన్ పాఠశాల బృందం పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కీలక సమావేశం సంగీతం శ్రీనివాస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి



సిరిసిల్లలో ఉన్న సమస్యలు, ప్రజా సంక్షేమం గురించి ఈరోజు మీనాక్షి నటరాజన్ గారితో జరిగిన ప్రత్యేక సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నేత సంగీతం శ్రీనివాస్ విస్తృతంగా చర్చించారు. సిరిసిల్లలో నేత కార్మికుల సమస్యలు, ముఖ్యంగా కరెంటు సబ్సిడీ అంశాన్ని మీనాక్షి గారికి వివరంగా తెలియజేశారు. నేతన్నల జీవనాధారం కరెంట్ మీదే నడవడం వల్ల సబ్సిడీలో వచ్చే ప్రతీ చిన్న సమస్య కూడా పెద్ద ఇబ్బందిగా మారుతోందని వివరించారు. అన్ని విషయాలు శ్రద్ధగా విన్న మీనాక్షి నటరాజన్ గారు, సిరిసిల్లలో ఉన్న ప్రతి సమస్యను ప్రభుత్వం త్వరలోనే పరిష్కరిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజలకు చేరవేయాలి అని చెప్పారు ఈ సమావేశంలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడిగితే అక్రమ అరెస్టుల

**అక్రమ అరెస్టులను ఖండించిన...**
**డివిజన్ బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు దేవజు హేమంత్....**

నర్సంపేట డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక

సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ పర్యటన సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం టిఆర్ఎస్వి విద్యార్థి నాయకుల అక్రమ అరెస్ట్....ప్రశ్నిస్తున్న విద్యార్థుల నాయకుల పైన అర్ధరాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని ..ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,ఇదేనా ప్రజా పాలన అని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ సధిరం వినయ్ భాస్కర్, పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్,నల్ల రవీందర్ తీవ్రంగా మండిపడ్డారు....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకు




ఇంత భయం,ఇచ్చిన హామీలు నెరవేర్చమని కోరితే.. అక్రమంగా అరెస్టు చేయడమేంటి అని ప్రశ్నించారు..6 గ్యారెంటీలు హామీ అమలు చేయాలని.. లేనిపక్షంలో రానున్న రోజుల్లో విద్యార్థులు నిరుద్యోగులతో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలియజేశారు.. కేసిఆర్ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే శంకుస్థాపనలు ప్రారంబోత్సవలు చేస్తున్నారు అని ..తప్ప కొత్తగా నర్సంపేట నియోజకవర్గానికి మిరు ఇచ్చిన నిధులు ఎమిలేవు అని అన్నారు..మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలోని పేద విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతిష్టాత్మకమైన మెడికల్ కాలేజీ తొ పాటు నర్సింగ్ కాలేజీ సైనిక్ స్కూల్ %ఽ% అన్ని మండల కేంద్రాల్లో , ఎస్సీ బిసి ఎస్టి మైనారిటీ గురుకుల పాఠశాలలు కళాశాలలు నర్సంపేట పట్టణంలో అన్ని వర్గాల విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు తిసుకొని వచ్చి శుక్రవారం రోజు నర్సంపేట నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తిర్చిదిద్దినటువంటి ఘనత మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ది అని అన్నారు..

# బీసీలకు రిజర్వేషన్ ల్లో అన్యాయం జరిగిందంటూ సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానం బాధాకరం

**సాయి ఈశ్వర చారి మరణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి**
**ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించాలి.....జాజుల లింగంగౌడ్ డిమాండ్**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 5:(తెలంగాణ పత్రిక):-

రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందంటూ హైదరాబాదులో పెట్రోల్ పోసుకొని సాయి ఈశ్వర చారి ఆత్మబలిదానం చేసుకోవడం చాలా బాధాకరమైన సంఘటన అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. సాయి ఈశ్వర చారి చిత్రపటానికి అమరవీరుల స్థూపం వద్ద బీసీ ఐకాస ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలు హక్కుల కోసం ఉద్యమించాలి కానీ మనస్తాపం చెంది ఈ విధంగా ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదన్నారు. యువత సమాజానికి ఎంతో అవసరమన్నారు.సాయి ఈశ్వర చారి మృతికి బిజెపి కాంగ్రెస్ పార్టీలే బాధ్యత వహించాలి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయాలి.ముమ్మాటికీ ఇది కాంగ్రెస్ బిజెపిలు చేసిన హత్యే. కాంగ్రెస్ బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులు ఎమ్మెల్యే , ఎంపీలు మీ పదవులకు రాజీనామా చేయాలి. సాయి ఈశ్వర చారి



కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం చేయాలి. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత, దోనేటి, అశోక్ చిత్రం ఉమ, ఈశ్వర చారి, రమేష్, ప్రభంజన్, మధు, నరేష్, రాంబాబు శ్రీనివాస్, లక్ష్మణ్, హరీష్, శివ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ రేవంత్ రెడ్డి... హిందూ దేవి దేవతల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**-బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే**
**-బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నర్సంపేట డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక

ఖబర్దార్ రేవంత్ రెడ్డి హిందువుల ఓట్లతో గెలిచి హిందూ దేవి దేవతలపై అనిచ్చిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.అనంతరం వారు మాట్లాడుతూ.. హిందూ దేవతలపై అనుచిత వాక్యాలు చేసి మెజారిటీ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. హిందూ దేవుళ్లను, ఆచారాలను కించపరిస్తే సహించేది లేదు. హిందూ దేవి - దేవతలపై, హిందూ సమాజంపై వ్యంగ్య భాషను వాడి, అనుచిత వ్యాఖలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హిందూ ద్వేషాన్ని






వెళ్లగక్కాడని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. ఈ విద్వేషపూరిత వైఖరి కి ఈరోజు వరంగల్ రోడ్ చౌరస్తా సీఎం పర్యటనను అడ్డుకునేందుకు యత్నించిన బిజెపి నాయకులు ....ప్రజా సమస్యలపై పోరాడితే దౌర్జన్యం చేయడమేకాక, అక్రమంగా అరెస్టు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పోలీసు రాజ్యం సాగిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు పాలన చేతకాదని, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రోడ్లమీదకు వస్తే.. పోలీసులతో అక్రమ కేసులు పెట్టించి, దౌర్జన్య కాండ కొనసాగిస్తోందని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పుట్టిన రోజు సందర్భంగా

**-ఆసుపత్రిలో రోగులకు పండ్లు చీరలు పంపిణీ**
**-జోగిపేట కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల**

తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం ( డిసెంబర్ 5)

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తన కూతురు త్రిష మణికంఠ ల ఇద్దరి పుట్టినరోజు సందర్భంగా శు క్రవారం జోగిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు మంజుల వారి జన్మదినోత్సవ




పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు చీరలు, పండ్లను పంపిణీ చేశారు.తండ్రి కూతుళ్ళ పుట్టినరోజు వేడుక సందర్భంగా వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దేవి రెండు సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో భాగంగా ప్రభుత్వం అభివృద్ధి కోసం దిశగా ఎన్నో పథకాలతో ముందుకు తీసుకెళు ్తందన్నారు.

# సంగారెడ్డిలో ప్రపంచాన్నేలా దినోత్సవ కార్యక్రమం

సంగారెడ్డి డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి:

సంగారెడ్డి లోని ఫల పరిశోధన కేంద్రంలో శు క్రవారం ప్రపంచ మేల దినోత్సవం పురస్కరించుకొని ఒక కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలని సూచించారు. అలాగే భూమిలో వేసిన పంటను మరియు పంట మార్పిడి చేయడం వలన రైతులకు మేలైన దిగుబడి వస్తుందని ఆయన తెలిపారు. నేలలు రకరకాలుగా ఉంటాయి వాటిలో పరిశోధన చేసి శాస్త్రవేత్తల ద్వారా ఏం పంట వేయాలని తెలుసుకొని పంటలు వేసినట్లయితే దిగుబడి బాగా వస్తుందని తెలిపారు. నీళ్లలో రసాయన ఎరువులు వాడకుండా ఉంటే భవిష్యత్ తరాలకు ఆరోగ్య పరిరక్షించడం ద్వారా సారవంతమైన భూమిని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికాంత్, డాక్టర్ మౌనిక, డాక్టర్ నితీష్ వంటి సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు చెప్పినట్టుగా చేస్తే పలపరశోధన కేంద్రమే కాకుండా ఏ ఇతర పంటల్లోనైనా భూసార పరీక్షలు చేయించుకుని పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని తెలియజేశారు.



## 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక

ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ కి చెందిన ముంతాజ్ బేగం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ శుక్రవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో ముంతాజ్ బేగం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బిక్షపతి, ఇమ్రాన్, టింకు గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ భగవంతరావు నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

వేములవాడ,డిసెంబర్,05, తెలంగాణ పత్రిక:



వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. యాదవ సంగం సమీపంలో ఉన్న పెరుగు జలంధర్ ఇంటిలో చోటుచేసుకున్న షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు ఒక్కసారిగా ఎగిసి పడ్డాయి. ఇంట్లో ఉన్న పత్తి భారీగా దగ్ధమవడంతో అగ్ని వేగంగా వ్యాపించింది. ప్రమాద సమయంలో కుటుంబ సబ్యులు బయట ఉండటం వలన ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకొని మంటలను నియంత్రించారు.

## ఒక లయన్స్ జనరల్ హాస్పిటల్ తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బోధన్ ఏ మ్మెల్యే సుదర్శన్ రెడ్డి




తెలంగాణ పత్రిక బోధన్. డిసెంబర్ 5.

మరి నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని రాకస్పేట్ లయన్స్ జనరల్ హాస్పిటల్ ను ఈరోజు బోధన్ ఏ మ్మెల్యే సు దర్శన్ రెడ్డి శుక్రవారం రోజున హాస్పిటల్ లో పరిశీలించడం జరిగింది హాస్పిటల్ లోని వసతులు సేవల గురించి అయన అడిగి తెలుసుకోవడం జరిగింది. రోగులకు మెరుగైన సేవలను అందించాలని అయన సూచించారు ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా వైద్యం రోగులకు అందించాలని. రోగులకు తక్కువ ఫీజుతో సేవ అందించాలని ప్రతిరోజు రోగులకు అన్నదానం ఏర్పాటు చేయాలని ఎటువంటి సమస్య రాకుండా చూసుకోవాలని ఆయన వైద్యులకు చెప్పడం జరిగింది.

## ఎర్రవెల్లి గ్రామపంచాయతీ ఎన్నికలను బహిష్కరణ...

**-ఎర్రవెల్లి రిజర్వాయర్ బాధితుల రిలే నిరహార దీక్ష...**

తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి



చారకొండ మండలం ఎర్రవెల్లి గ్రామస్తులు సర్పంచ్ ఎన్నికలను బహిష్కరించారు ఎర్రబెల్లి గ్రామం రిజర్వాయర్లో ముంపుకు గురవుతుంది గత కొన్ని సంవత్సరాల నుండి భూ పరిహారం అందిన, రైతులు కోల్పోతున్న భూమి విస్తరణం విస్తీర్ణం మొత్తం 593 ఎకరాల 27 గుంటలు కాగా ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఒక ఎకరాకు ఐదు లక్షల 50 వేల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారని ఇవ్వడం జరిగింది. ఎకరాకు 5 లక్షల ఇవ్వడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తూ రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గిస్తే మా గ్రామం ముంపుకు గురి కాకుండా ఉంటుందని పలు ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే,ఎంపీలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ఎర్రవెల్లి గ్రామపంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


## భూపాలపట్నం పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ



పినపాక,, డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)

పాఠశాలలో విద్యార్థులు హాజరు పెంచడంతోపాటు, నాణ్యమైన భోజనం అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఈఓ నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం పినపాక మండలంలో భూపాలపట్నం పాఠశాలను ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. ఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను సామర్థ్యాలను పరిశీలించారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ మినిట్స్. పిల్లల తరగతి వారీగా సామర్థ్యాలను పరిశీలించారు. బుక్స్. లైబ్రరీ రిజిస్టర్ తో తోపాటు పాఠశాలలో పలు రికార్డ్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే రెండు ఎకరాల భూమిలో ప్లాట్లు ఇస్తా...

-లింగారెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థి మాజీ సైనికుడు అన్వర్ పాషా.



తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మేనిఫెస్టో హామీలు ప్రజలను మెప్పు పొందేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు,సర్పంచ్ అభ్యర్థి అన్వర్ పాషా తన సొంత వ్యవసాయ భూమిలో రెండు ఎకరాల విస్తీర్ణంలో నిరుపేదలకు ప్లాట్లు చేసి ఉచితంగా ఇస్తానని హామీ ఇస్తున్నారు. ఇవే కాకుండా గ్రామంలోని పలు గ్రామ దేవతలను ప్రతిష్ట చేస్తానని,గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి ప్రవహరీ గోడ నిర్మిస్తానని, గ్రామ బొడ్రాయి పండుగను తన సొంత డబ్బులతో నిర్వహిస్తానని మసీదులకు, చర్చిలకు తన సొంత డబ్బులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీలు ఇవ్వడంతో వెల్దండ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో ఒక రాజకీయ వాతావరణం ఏర్పడింది.

## స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కత్తుల సుధాకర్

దేవరుప్పుల, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):




మండలంలోని కడవెండి గ్రామ తెలంగాణ ఉద్యామకారుడు కత్తుల సుధాకర్ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గా సీతారాంపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ ధాఖలు చేశారు. కడవెండి గ్రామంలో రిజర్వేషన్ ఎస్సీ జనరల్ వచ్చినందున డా"బీ.ఆర్ అంబేడ్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని చేత పట్టుకొని నామినేషన్ వేశారు.

## ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుకోవాలని

-జగిత్యాల అడిషనల్ ఎస్పీ శేషాద్రినీ రెడ్డి



గొల్లపల్లి డిసెంబర్ 05తెలంగాణ పత్రిక

ధర్మపురి నియోజకవర్గంలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ లు జరుగుతున్న సందర్భంగా శుక్రవారం జగిత్యాల అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి, గుంజపడుగు చిలువ్వ కోడూరు నామినేషన్ కేంద్రాలను మరియు పోలింగ్ సెంటర్లను సందర్శించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించి, సిబ్బందికి తగు సూచనలను తెలియజేశారు నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్ఐ ,కృష్ణ సాగర్ రెడ్డికి సూచించారు అడిషనల్ ఎస్పీ వెంట ఎస్ఐ ,కృష్ణ సాగర్ రెడ్డి కానిస్టేబుల్ గొల్లరవి, వేణు పోలీసు సిబ్బంది పాల్గొన్నార్

# మీరు చేసేది ప్రజాపాలన అయితే అక్రమ అరెస్టులు ఎందుకు

-అర్ధరాత్రి దాటిన తర్వాత సీఎం పర్యటన నేపథ్యంలో బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు...

- అరెస్టులు చేసి వివిధ స్టేషనులకు తిప్పుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన పోలీసులు...

- ఈ అక్రమ అరెస్టులను ఖండించండి.
గూడూరు సందీప్

- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ నాశనం చేస్తే...

-6 గ్యారంటీ లు 420 హామీలపేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చెస్తుందని మండిపడ్డారు...

నర్సంపేట డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక




వాళ్లు తెలంగాణను నాశనం చేశారని చెప్పుకొని, ప్రజలకు కోసం ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని నమ్మబలికి 6 గ్యారంటీలతో 420 హామీలతో రెండు సంవత్సరాలు గడిచినా కూడా ప్రజలను మభ్యపెడుతూ కాలం ఎల్లదిస్తున్న మిమ్మల్ని ప్రజా గొంతుగా ప్రశ్నిస్తే అక్రమ అరెస్టు చేపియ్యడమే ఈ ప్రజాపాలనకు నిదర్శనమా అక్రమఅరెస్ట్ లు చేయించడం పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి చేయడంపై ఉండాలి రెండు సంవత్సరాలు పరిపాలన గాలికి వదిలేసి ఇప్పుడు సీఎం ఎమ్మెల్యే కి సఖ్యత కుదరగానే ఈరోజు నర్సంపేట గుర్తుకు వచ్చి ఎక్కడ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోదామనే భయంతో అభివృద్ధి పేరిట వరాల జల్లు కురిపించడం వారి రాజకీయ దివాలా కోరు తనానికి నిదర్శనం ఇప్పటికైనా నర్సంపేట నియోజకవర్గం లో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఈ మూడు సంవత్సరాల కాలంలో నెరవేర్చాలి లేకపోతే ప్రజలు రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిస్తున్నాం. ఈ అక్రమ అరెస్టు చేసిన వారిలో రూరల్ అధ్యక్షులు అంబేద్కర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారావులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,సినీయర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, జూలూరి మనీష్ గౌడ్, శీలం సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, మాస్ శివ, చిలుక కుమారస్వామి, ఊరటి శ్రీకాంత్, చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్,అశోక్ తప్పెట్ల, సతీష్,బానోతు రాజేందర్, సామల ప్రవీణ్ కుమార్, దామెర ఆకాష్, తదితరులు పాల్గొన్నారు

# కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నందు ప్రపంచ నేల దినోత్సవం కిసాన్ మేళ

హుజురాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)




కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నందు ప్రపంచ నేలల దినోత్సవ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ %ఉ% అధిక సాంద్రత పద్ధతి పై కిసాన్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ మానవాళికి ప్రకృతి ప్రసాదించిన సహజ వనరుల్లో నేల ఒకటి. నేల ఎన్నో రకాల సూక్ష్మ జీవులకు ఆవాసాన్ని కల్పిస్తుంది. కానీ రసాయన ఎరువులు పురుగు మందుల వాడకం పెరగడం, కాలుష్య ఉద్గారాల వల్ల నేలలు నిస్సారమవుతున్నాయని కావున పంటల నాణ్యత, దిగుబడి తగ్గిపోతున్నాయని ఈ పరిస్థితిని మార్చేందుకు ఆహార, వ్యవసాయ సంస్థ(ఎస్ఏవో) ఏటా డిసెంబరు 5న అంతర్జాతీయ మృత్తికా దినోత్సవం నిర్వహించినట్లే ఈసారి 'ఆరోగ్యవంతమైన నేల–ఆరోగ్యకరమైన పట్టణాలు' అనే నినాదం తో నిర్వహించినట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ రంగం పరంగా నేల తల్లిని కాపాడుకోవడం భవిష్యత్తు తరాల వారికి సారవంతమైన నేలలను అందిచడం అందరి బాధ్యత అని తెలిపారు. ఆ దిశగా వెళ్ళల్లంటే రైతులు ప్రకృతి వ్యవసాయ వైపు మొగ్గ చూపాలని కోరారు. అదేవిధంగా జె విజయ్ సేద్య విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ మరియు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించారు. దినిలో భాగంగా ప్రకృతి వ్యవసాయం లో ఎక్కువ పెట్టుబడి లేకుండా ఆవు మూత్రం, ఆవు పేడ, పచ్చి రొట్టె ఎరువులతో నేల సారాన్ని పెంచడం %ఉ% ప్రకృతి సిద్ధమైన కాషాయాలు వంటివి ఉపయోగించడం వల్ల తెగుళు– పురుగుల నియంత్రణ తో పాటు రసాయన ఎరువులు, పురుగు మందులు లేకపోవడం వల్ల నాణ్యమైన పంటను పండించడం వల్ల ఆరోగ్యం ను మెరుగుపరుచుకునే దిశగా వెళ్లాలని సూచించారు. మరియు డా ఎల్ మహేష్ విస్తరణ విభాగ శాస్త్రవేత్త రైతులకు అధిక సాంద్రత పత్తి విధానం గురించి అనగా ఈ విధానం లో మొక్కల మధ్య దూరం తక్కువ చేసి నా టడం వల్ల ఎక్కువ మొక్కలు వుండి తక్కువ ఖర్చు తో ఎక్కువ లాభం వచ్చేలా వుంటుంది. కావున రైతులు ఇటువంటి విధానాల పై అవగాహన పొంది ప్రతి ఒక్కరూ వాటిని పాటించేలా వుండాలని కోరారు. అలాగే జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల కన్నా ముందు నుండి ఇటువంటి రోజు ను జరుపుకోలేదని 2015 నుండే ప్రపంచ మృతిక దినోత్సవమును జరుపుకుంటునామని ఈ రోజు యొక్క ప్రాముఖ్యత ను గురించి వివరించారు. ప్రస్తుత నేల ఆరోగ్యం దృష్ట్యా ఇటువంటి రోజున నేల మరియు దాని ప్రాధాన్యం గురించి చర్చించుకుంటున్నామని అలా అని ఈ ఒక్క రోజు కాకుండా ప్రతి రోజు అందరూ తమ వంతు బాధ్యత గా నేల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ దానికి అనుగుణంగా నడుచుకోవాలని వివరించారు. ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి కుమారస్వామి మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయం లో భాగంగా నేల తయారీ నుండి పంట కోత కు వచ్చే వరకు చేయవలసిన పద్ధతులపై అవగాహన కల్పించారు అలాగే కె సుప్రజ ల్యాబ్ టెక్నీషియన్ కేవికే మాట్లాడుతూ భూసార పరీక్ష ద్వారా నేల ఆరోగ్యం గురించి తెలుసుకోవచ్చు అని కావున రైతులు అందరూ తప్పకుండా తమ వంతు బాధ్యత గా క్రమం తప్పకుండా ప్రతి రెండు సంవత్సరాల కొకసారి భూసార పరీక్ష చేసుకోవాలని, గత 3 సంవత్సరాల నుండి చేసిన భూసార పరీక్ష ఆధారంగా ప్రస్తుతం నేల ఏ పరిస్థితిలో ఉందని రైతులకు వివరించడం జరిగింది. అలాగే ప్రకృతి వ్యవసాయం మరియు పత్తి లో అధిక సాంద్రత విధానం చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా వున్న ఆదర్శ రైతులు వారి అనుభవాలను,సలహాలను –సమస్యలను తోటి రైతులకు శాస్త్రవేత్తలకు తెలియచేయడం జరిగింది మరియు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కేవికే శాస్త్రవేత్తలు – సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు సిబ్బంది, పత్తి లో అధిక సాంద్రత విధానం ప్రాజెక్టు సిబ్బంది మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విజయవంతంగా జరిగిన మెగా జాబ్ మేళా కార్యక్రమం






మెగా జాబ్ మేళాలో పాల్గొన్న 16 ప్రైవేట్ కంపెనీ ప్రతినిధులు

81మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక )

టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు శుక్రవారం పెద్దపల్లి రీజనల్ టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా భారీ స్పందన వచ్చిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి అధికారి మాట్లాడుతూ,నిరుద్యోగ యువతకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని, అందులో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తెలిపారు. మెగా జాబ్ మేళా కార్యక్రమానికి 16 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రత్యేకత ఏర్పాటు చేసారని, ముందస్తుగానే ప్రభుత్వ ప్రైవేటు ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ వృత్తి నైపుణ్యం కళాశాలలకు జాబ్ మేళా నిర్వహణపై సమాచారం అందించడంతో మొత్తం 931 మంది నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రాడ్యుయేషన్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మెగా జాబ్ మేళా కు హాజరై అయ్యారని వివిధ కంపెనీలు , నిరుద్యోగ యువతీ, యువకుల నైపుణ్యాలు విద్యా అర్హతలను పరిశీలించి 81మందికి సెలెక్ట్ చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, నిరుద్యోగ యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి అధికారి సూచించారు. వివిధ కంపెనీల నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులకు కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ఉద్యోగ నియామక పత్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జానమ్మ బుచ్చాలు ను గెలిపించాలని గడపగడప ప్రచారం

**-గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు**

కోదాడ: డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)



కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు గ్రామంలో పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచారం చేస్తూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను ఎన్నుకోవాలని ఆమె గడపగడపకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గణపవరం గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గణపవరం గ్రామపంచాయతీలో పెద్ద ఎత్తున మెజారిటీతో ప్రజలు గెలిపించినట్లయితే ఉత్తమ్ కుమార్ రెడ్డి , పద్మావతి రెడ్డి కానుకగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్ల నారప్ప రెడ్డి, అంచూరి శ్రీధర్ రెడ్డి, గోపాలకృష్ణ, మహిళలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చౌదర్ గూడ గ్రామం అభివృద్ధి చెందాలంటే మల్చలం లక్ష్మి లింగంను గెలిపించండి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 05, తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం చౌదరిగుడ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్చలం లక్ష్మీ లింగంను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చౌదర్ గూడ ప్రజలకు సూచించారు.ప్రజారంజక పాలనలో గ్రామ సమస్యలే ఎజెండాగా గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తిగా ఓటర్ మహాశయులు గుర్తించి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మల్చలం లక్ష్మీ లింగం కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మల్చలం లక్ష్మీ లింగం కత్తెర గుర్తు తో పోటీ చేస్తున్న అభ్యర్థి తో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరిగుడ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తదనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగుతుందని గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా ముఖ్యమంత్రి కోట్ల నిధులు కేటాయిస్తున్నారని ఆయన అన్నారు. చౌదరిగుడా గ్రామం సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వ్యక్తిని గ్రామం కోసం పని చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. మీ గ్రామ వ్యక్తిగా మల్చలం లక్ష్మీ లింగం సర్పంచి గా బరిలో ఉన్నందున ప్రజలందరూ సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. గ్రామంలో ఏ లాంటి సమస్యలు ఉన్న ఇబ్బందులు ఉన్న ఎన్నికల అయిన తర్వాత సత్వరమే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మల్చలం లక్ష్మీ లింగం మాట్లాడుతూ చౌదర్ గూడా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాట ఇస్తున్నానని అన్నారు. గ్రామంలో మంచినీటి సౌకర్యం, హెల్త్ క్యాంపులు, రోడ్డు రవాణా సౌకర్యాలు, అదేవిధంగా పారిశుధ్యం విషయంపై దృష్టి సారించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాట ఇస్తున్నానని, ప్రజా సంక్షేమం గ్రామ అభ్యుదయమే లక్ష్యంగా నిరంతరం మీరు ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామ ప్రజల సేవ చేసుకునే అవకాశం కల్పించాలని చౌదరి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.

## నేడు పినపాక మండలంలో పర్యటించనున్న మంత్రి సీతక్క

**- మల్లారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చందా ప్రసాద్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించనున్న మంత్రి**

పినపాక. డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక)

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క శనివారం పినపాక మండలంలో పర్యటించనున్నారు. మల్లారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చందా వరప్రసాద్ గెలుపుకోసం ఆమె ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి.గ్రామంలో జరుగుతున్న స్థానిక



సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం

సాధించాలని లక్ష్యంగా మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇంటింటి ప్రచారంతో పాటు ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. చందా వరప్రసాద్ అభ్యర్థిత్వానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్న నేపథ్యంలో, సీతక్క పర్యటన మరింత ఉత్సాహాన్ని నింపనుందని నాయకులు తెలిపారు. పార్టీ గెలుపుకోసం కీలకమైన ఈ ప్రచారంలో గ్రామస్థులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పెంటకుర్దు గ్రామపంచాయతీ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ గైని రాములు బ్యాట్ గుర్తుతో ఒక దళిత యువకుడు హ్యాండీ క్యాప్డ్ బరిలో ఉన్నారు

తెలంగాణ పత్రిక బోధన్ డిసెంబర్ 5.

నిజాంబాద్ జిల్లా బోదన్ మండలంలోని పెంటకుర్దు గ్రామంలో పెన్షన్లు ఇప్పించడం రేషన్ కార్డులు ఇప్పించడం మరియు వికలాంగుల ప్రతి సమస్యపై పోరాటం చేయడం ఎన్ పి ఆర్ డి. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నారు గతంలో ఇండియా ప్రజా బంద్ పార్టీ తరపున బోధన్ ఎమ్మెల్యేగా నామినేషన్ వేయడం జరిగింది. ఎస్సీలకు ఫంక్షనల్ మంజూరు చేయడం అలాగే గెలిచిన అనంతరం బీసీలకు కూడా ఫంక్షన్ హాల్ మంజూరు చేయడం పెంటకుర్దు లో అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి వీధి దీపాలు లేకపోవడం ఈ దీపాలు పెట్టించడం మరియు సీసీ కెమెరాలు పెట్టించడం కరెంటు స్తంభాలు 30 వేయిస్తాను మహిళా మండలి శిథిలవస్థకు



వచ్చింది కాబట్టి కొత్త మహిళా మండలి కట్టిస్తాను ఎస్సీల కమ్యూనిటీ హాల్ కు కూడా లేనందున దానిని కూడా నిర్మిస్తానని గైని రాములుచెప్పడం గ్రామ ప్రజలందరూ తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరికి నేను అందుబాటులో ఉంటానని ఆయన చెప్పడం జరిగింది స్వతంత్ర అభ్యర్థి పెంటకు ర్దు పాత గ్రామపంచాయతీ నుండి పోటీ చేస్తున్నారుప్రతి ఒక్కరికి నేను అందుబాటులో ఉంటానని మాట్లాడడం జరిగింది

## తొర్రూరు సిపిఎం నాయకులను జైల్లో నిర్బంధించడాన్ని ఖండిస్తున్నాం

**-సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**
**-గునిగంటి రాజన్న**

పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక) ప్రతినిధి

ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ ఇండ్లు మంజూరి చేయాలని శాంతియుతంగా పోరాడుతున్న పేద ప్రజలకు అండగా నిలిచిన సిపిఐఎం నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఆరు నెలలుగా



ఇండ్లు లేని నిరుపేదలకు నిర్మించి ఉన్న ఇండ్లను మంజూరి చేయాలని పోరాటం చేస్తున్న వారికి ఎర్రజెండా అండగా నిలిచిందన్నారు. ఈ సందర్భంలో సమస్యను పరిష్కరించే దిశగా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి చొరవ చూపాలన్నారు. తక్షణమే అరెస్టు చేసిన నాయకులను బేసరత్తుగా విడుదల చేయాలన్నారు. చిన్నచిన్న కారణాలను సాకుగా చూపిస్తూ నాయకులను అరెస్టు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# నామినేషన్ వేసిన కాసాని సత్తయ్య

దేవరుప్పుల, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన దేవరుప్పుల గ్రామ బిజెపి పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాసాని సత్తయ్య శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన దేవరుప్పుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సయ్యకి నామినేషసన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు చింత సృజన్, పెద్ద ఉప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మార్చాలలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి భారతమ్మ



తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు.గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు, గుర్తులు వచ్చిన తర్వాత అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రచారంలో భాగంగా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారతమ్మ గ్రామంలో ప్రధాన వీధుల గుండా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా భారతమ్మ మాట్లాడుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు,కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పాటలతో ప్రచారాన్ని నిర్వహించారు.ద

## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా మేడిపల్లి సత్యం

**-బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ నాయకుల అభినందనలు.**



హుజురాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం రోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యువ నాయకులు ప్రణవ్ బాబు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత దేశిని కోటి సంయుక్తంగా మేడిపల్లి సత్యం ని ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన చింత రవి



దేవరుప్పుల, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):

మండలం లోని కామారెడ్డి గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా చింత రవి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా దేవరుప్పుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నర్సయ్యకు నామినేషసన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బస్వ సావిత్రి, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పరిచి చూపిస్తా

**-సర్పంచ్ అభ్యర్థి నాన్నవాళ్ళ కుమార్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్05 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామ పంచాయతీలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నాన్న వాళ్ల కుమార్ బరిలోకి దిగారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో ఉన్న సమస్యలే పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క వేణుగోపాల్, నాన్న వాళ్ళ శివ, కనకమామిడి కిట్టు ముదిరాజ్, సినీగంటి సిద్ధులు, మండే కుమార్, టిల్లు, ప్రవీణ్, పాల్గొన్నారు.

## పరిశీలకురాలు భారతి లక్పతి నాయక్



నర్సాపూర్/కౌడిపల్లి ( తెలంగాణ దినపత్రిక. డిసెంబర్. 5
పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు నియమితులైన 'రాష్ట్ర పరిశీలకురాలు భారతీ లక్పతి నాయక్' ఈరోజు (శుక్రవారం) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న మూడో విడత నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేసి, నామినేషన్ల రిజిస్టర్లు పరిశీలించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని పొరపాట్లకు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీఓ మైపాల్, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, స్థానిక ఎస్సై మురళి సంబంధిత ఎన్నికల అధికారులు ఉన్నారు.

## పెద్దమడూరులో నామినేషన్ వేసిన పానుగంటి కృష్ణ



దేవరుప్పుల, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):
మండలంలోని పెద్దమడూరులో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పానుగంటి గిరి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో సుమారు వెయ్యి మందితో భారీ ర్యాలీ నిర్వహించారు.

## ధూప దీప నైవేద్య అర్చకులందరికీ ఒకేసారి వేతనాలు చెల్లించాలి



డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక): ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ, ప్రధాన కార్యదర్శి వేంకటాద్రి స్వామి లు మాట్లాడుతూ రాష్ట్ర ములో ఉన్న డి డి ఎన్ పూజారులు వేతనం కొందరికి వచ్చి కొందరికి రాకపోవడం తో వేతనాలు రాని పూజారుల బాధ వర్ణనా తీతంగా ఉన్నదన్నారు. చాలిచాలని వేతనం అందులో వేతనాలు రాకపోవడం గురించి దేవాదాయ శాఖ కమిషనర్ ని హైదరాబాద్ లో కలిసి పూజారులందరికీ ఒకేసారి వేతనం వచ్చేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీర్ల వంచ కృష్ణ మాచర్యులు శివప్ప పంచాంగం శేషచార్యులు సంతోష్ మహేందర్ రమణ చార్యులు వివిధ జిల్లాలనుండి చాలా మంది పూజారులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య అర్చకులందరికీ ఒకేసారి వేతనాలు చెల్లించాలి

కామారెడ్డి, డిసెంబర్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):



ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ, ప్రధాన కార్యదర్శి వేంకటాద్రి స్వామి లు మాట్లాడుతూ రాష్ట్ర ములో ఉన్న డి డి ఎన్ పూజారులు వేతనం కొందరికి వచ్చి కొందరికి రాకపోవడం తో వేతనాలు రాని పూజారుల బాధ వర్ణనా తీతంగా ఉన్నదన్నారు. చాలిచాలని వేతనం అందులో వేతనాలు రాకపోవడం గురించి దేవాదాయ శాఖ కమిషనర్ ని హైదరాబాద్ లో కలిసి పూజారులందరికీ ఒకేసారి వేతనం వచ్చేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీర్ల వంచ కృష్ణ మాచర్యులు శివప్ప పంచాంగం శేషచార్యులు సంతోష్ మహేందర్ రమణ చార్యులు వివిధ జిల్లాలనుండి చాలా మంది పూజారులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రంపై ఆకస్మిక తనిఖీ.

**-మీసేవ కమిషనర్ రవికుమార్**

కోదాడ : డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)
కోదాడలోని మీసేవ కేంద్రాన్ని శుక్రవారం ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ మీసేవ కమిషనర్ టి. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అకస్మాత్తుగా కమిషనర్ సందర్శించడంతో కేంద్రంలో ఒకసారిగా హడావుడి నెలకొంది. మీ సేవల నిర్వహణ, రుసుముల వసూళ్లు, టోకెన్ విధానం, డిజిటల్ రికార్డులు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.తనిఖీలో భాగంగా కమిషనర్ కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరంగా ఆరా తీశారు. రిజిస్టర్ పరిశీలన, లాగిన్ రిపోర్టులు, పని వేళల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు.సర్వీస్‌లను సమయానికి



అందిస్తున్న తీరు, ప్రజలతో స్టాఫ్ ప్రవర్తన, పని తీరు చూసి కమిషనర్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా కేంద్ర నిర్వాహకుడు కొనసాగిస్తున్న క్రమశిక్షణ, సేవలపై చూపుతున్న నిబద్ధతను మెచ్చుకున్న కమిషనర్, అందరి సమక్షంలో మీసేవ నిర్వాహకుడికి సన్మానం చేసి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.నియమనిబంధనలు పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలు రాష్ట్రానికి ఆదర్శం. ఇక్కడి టీమ్ పనితీరును అభినందించాలన్నారు. కమిషనర్ తనిఖీ సన్మానం జరుగుతుండగా ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వివరించారు. కొద్ది నిమిషాలు వారితో మాట్లాడి, అవసరమైన దిశలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.కోదాడలో మీసేవ సేవలు మరింత మెరుగుపడతాయన్న నమ్మకంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఈడియం గఫూర్ అహ్మద్, డిస్టిక్ మేనేజర్ సైదా నాయక్, మీసేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పోలింగ్ జరిగే మండలాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-పంచాయతీ ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి.**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక )
పంచాయతీ ఎన్నికల విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగే కమాన్ పూర్ , రామగిరి మంథని ,ముత్తారం, శ్రీరాంపూర్ మండలాల లోని ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పంచాయతీ ఎన్నికల సంబంధించి డిసెంబర్ 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపిడివో కార్యాలయం వద్ద ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్



ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధన ప్రకారం సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల



సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల, రిసెప్షన్ సెంటర్లో వద్ద ఏర్పాట్లు పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మంథని పట్టణంలోని శ్రీపాద మార్గ్ 4 లైన్ విస్తరణ పనుల కోసం అలైన్మెంట్ ను కలెక్టర్ పరిశీలించి ట్రెంచ్ కట్టింగ్ పనులు సజావుగా జరిగేలాచూడాలన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వింటే మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జడ్పీ సీఈఓ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ప్రభుత్వ కళాశాలకు కందకట్ల సిద్దు రెడ్డి చేయూత

**-30 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి.**

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక.
సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి మరోమారు తన సొంత నిధులతో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 30 లక్షల రూపాయలతో వాటర్ ఫిల్టర్ వాలీబాల్ కోర్టు వాష్రూమ్స్ ఏర్పాటు చేశారు. శుక్రవారం నాడు



రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్ తో కలిసి వాటిని ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కందకట్ల సిద్దు రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనియాడారు. ప్రతి ఒక్కరు సేవ గుణాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సందర్భంగా కందకట్ల సిద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. సిద్ది రెడ్డి చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను బట్టి విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు.

## మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి గారి 16వ వర్ధంతి సందర్భంగా

డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక:
మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంత్ చారి గారి 16వ వర్ధంతి సందర్భంగా, వారి స్వగ్రామమైన పొడిచేడులో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్ చారి గారి తల్లి శ్రీమతి శంకరమ్మ గారు AIVF ఉమెన్ వింగ్ రామంతపూర్ డివిజన్ టీమ్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి AIVF ఉమెన్ వింగ్ రామంతపూర్ డివిజన్ తరపున



అధ్యక్షులు నాగలక్ష్మి గారు మరియు కార్యవర్గ సభ్యులు మాధవి గారు ఇతరులు హాజరయ్యారు. అల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వ కర్మ విమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ తెలంగాణ విశ్వ బ్రాహ్మణుల సమాజం అందరి తరుపున "శ్రీ కాసోజు శ్రీకంత చారీ " గారికి 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళిళ్ళు ఈరోజు అనగా గురువారం డిసెంబర్ 4వ తారీకు అర్పించడం జరిగింది.

## హనుమండ్ల గుడి లేని ఊరు ఉండొచ్చు ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు.....

**-మరో3500ఇందిరమ్మ ఇల్లు నర్సంపేట నియోజకవర్గానికి హామీ**

**-ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి**

నర్సంపేట డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి శుక్రవారం నర్సంపేట పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొనడానికి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మంత్రులు ఇతర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలసి ఈరోజు సుమారు రూ.508 కోట్ల 84 లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు



కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.రూ. 56.40 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి నెక్కొండ హెచ్ఎం రోడ్డు 2ఎల్ ంపీఎస్ / 4ఎల్ లైన్ల రహదారికు రూ. 82.56 కోట్లతో హనుమకొండ -నర్సంపేట- మహబూబాబాద్ హెచ్ఎం రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుకు నర్సంపేటలో రూ. 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు, రూ.130.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల మరియు వసతి గృహముల నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు, నర్సంపేట పట్టణంలో రూ. 20.కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు, రూ.17.28 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి పాకాల హెచ్ఏఎం రోడ్డు 2ఎల్ ంపీఎస్ లైన్ల పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, అనసూయ సీతక్క, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.